teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 220 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 10 డిసెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## యథావిధిగా గ్రూప్-2 పరీక్షలు

**వాయిదా వేయాలని కోరిన అభ్యర్థులకు హైకోర్టులో నిరాశ**

**పరీక్షకు వారం ముందు జోక్యం చేసుకోబోం : హైకోర్టు**





.. వివరాలు 2లో




# మరింత సులభతరంగా మీసేవ సర్వీసులు



**ఇకపై మీ సేవా దాకా పోవాల్సిన అవసరం లేదు**

**ఒక్క క్లిక్‌తో మన ఫోన్‌లోనే పనులన్నీ**

**మొబైల్ యాప్ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం**

**మీ సేవ సర్వీసులను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లు కావాలన్నా, బర్త్ సర్టిఫికెట్ పొందాలన్నా, బిల్లులు కట్టాలన్నా ఇకపై మీ సేవా దాకా పోవాల్సిన అవసరం లేదు. ఒక్క క్లిక్ తో మన ఫోన్‌లోనే ఆ పనులన్నీ చేసుకోవచ్చు.**

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): అందుకు అనుగుణంగా ప్రజలు సులువుగా, సమర్థవంతంగా తమకు కావాల్సిన సేవలను పొందేందుకు మీ సేవ యాప్ ను ప్రభుత్వం రూపొందించింది. ఇటీవలే హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మీ సేవ యాప్‌ను ఆశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. అలాగే రాష్ట్రంలో

మిగతా 2 లో

## జీవో 46 పిటిషన్‌పై సుప్రీం కోర్టులో కీలక మలుపు

**కౌంటర్ ఫైల్ దాఖలుకు ప్రభుత్వానికి నోటీసులకు ఆదేశాలు**




**పోలీస్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన జీవో 46 పై వేసిన పిటిషన్ సుప్రీం కోర్టులో కీలక మలుపు తిరిగింది. సోమవారం సుప్రీంకోర్టులో జీవో 46పై విచారణ జరిగింది.**

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): జీవో 46పై తమ వైఖరి, పోస్టల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ జనవరి 27 కు వాయిదా వేసింది. కేసు తేలే దాక భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న 900 పోస్టల భర్తీ ఆపాలని బాధితుల తరుపు లాయర్ ఆదిత్య సొంది వాదించారు. ఈ నేపథ్యంలోనే తదుపరి విచారణ వరకు వేచి చూడాలని

మిగతా 2 లో



## యువత దేశాభివృద్ధికి సహకరించాలి


**యువతకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ**

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే దార్శనికతను సాధించేందుకు యువత బ్రిగేడ్ రాజకీయాల్లోకి రావాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అహ్మదాబాద్‌లోని రామకృష్ణ మఠం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన ప్రధాని, రాజకీయాలతో సహా ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగంలో ముందుండడానికి దేశం యువతను సిద్ధం చేయాలని అన్నారు. మెరుగైన మానవాళికి

మిగతా 2 లో

## దేశ మహిళలకు ప్రధాని నరేంద్ర మోడీ శుభవార్త

**బీమా సఖి యోజన పథకాన్ని ప్రారంభించిన మోదీ**




.. వివరాలు 2లో



## ఆర్‌బీఐ నూతన గవర్నర్‌గా మల్హోత్రా నియామకం

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తదుపరి గవర్నర్‌గా రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. మల్హోత్రా, 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్ ఐఏఎస్ అధికారి. శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారంతో

మిగతా 2 లో

## కవులు, కళాకారులకు సీఎం రేవంత్‌రెడ్డి తీపికబురు

**తొమ్మిది మందికి 300 గజాల స్థలం, కోటి రూ. నగదు**

హైదరాబాద్, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కవులు, కళాకారులకు సీఎం రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఒక వ్యక్తి కోసమో ఒక కుటుంబం కోసమో తెలంగాణ తెచ్చుకోలేదని అన్నారు. ఉద్యమాన్ని కవులు, కళాకారులు భుజాన వేసుకొని నడిపించారని కొనియాడారు. తమ ఆట పాటలతో ఉ ద్యమాన్ని ఉర్రూతలూగించారని అన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాన్ని కళ్లకు కట్టినట్లు స్థూపం రూపొందించిన ఎక్కా యాదగిరిని సీఎం

మిగతా 2 లో



## కమర్షియల్ ఏరియాల్లో చెత్త సమస్యకు చెక్

**ప్రతి షాపు ముందు డస్ట్ బిన్ ఏర్పాటు**


**చెత్తను స్వచ్ఛ ఆటోల్లోనే వేయాలని ఆదేశాలు**


**లేదంటే ఫైన్లు మారకపోతే ట్రేడ్ లైసెన్స్ రద్దు**

**కమర్షియల్ ఏరియాల్లో చెత్త నిర్వహణపై బల్దియా దృష్టి**

హైదరాబాద్, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): కమర్షియల్ ఏరియాల్లో చెత్త సమస్యకు చెక్ పెట్టేందుకు ఇక నుంచి ప్రతి షాపు ముందు డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని బల్దియా ఆదేశించింది. ఆ డస్ట్ బిన్లలో వేసిన చెత్తను తప్పనిసరిగా స్వచ్ఛ ఆటోల్లో మాత్రమే వేయాలని

మిగతా 2 లో



## ఢిల్లీ కర్తవ్య పథ్ లో తెలంగాణ శకటానికి దక్కని అవకాశం

**మూడో రౌండ్‌లో తిరస్కరించిన కేంద్ర కమిటీ**

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): వచ్చే ఏడాది రిపబ్లిక్ డే వేడుకల్లో ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో శకటాన్ని ప్రదర్శించేందుకు తెలంగాణకు అవకాశం దక్కలేదు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే నమూనాలను

మిగతా 2 లో

## తెలంగాణ తల్లి విగ్రహంపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ

**రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలుపుతూ గెజిట్ విడుదల**

హైదరాబాద్, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ తల్లి విగ్రహంపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ నుంచి ఆమోదం తెలుపుతూ గెజిట్ విడుదల చేసినట్లు తెలిపింది. ప్రభుత్వం జారీ చేసిన జీవోలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, కలెక్టర్ ఆఫీసులలో తెలంగాణ

మిగతా 2 లో



## ప్రతినెల ఒకరోజు స్వయంగా హాస్టళ్లలో తనిఖీలు చేస్తా

**మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి చిట్ చాట్**

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైదరాబాద్ లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు మీడియాతో పంచుకున్నారు. ఇకపై ప్రతినెల ఒకరోజు తాను స్వయంగా గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో తనిఖీలు

మిగతా 2 లో





## అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు తీవ్ర ఉద్రిక్త

**అదానీ రేవంత్ దోస్తీ ఆరోపణలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన**

హైదరాబాద్, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అదానీ రేవంత్ దోస్తీపై నిరసన తెలుపుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ టీ షర్టులపై ప్రింట్

మిగతా 2 లో

# మరింత సులభతరంగా మీసేవ సర్వీసులు

మొదటి పేజీ తరువాయి

టీఫైబర్ఇంటర్నెట్ సేవలనూ ప్రారంభించారు. మీ సేవా యాప్ద్వారా 150 వరకు సేవలను అందించనున్నారు. ఎక్కడైనా ఎప్పుడైనా మీ సేవా ద్వారా ప్రజలు తమకు కావాల్సిన సేవలను పొందేలా యాప్ను డిజైన్చేశారు. అంతేగాకుండా జనాల రద్దీ ఎక్కువగా ఉండే మాల్స్, ఎయిర్పోర్టులు, మెట్రో స్టేషన్లు, ఇంటిగ్రేటెడ్కలెక్టరేట్ల వద్ద మీసేవా కియోస్క్లనూ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఈ యాప్ ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం అప్లికేషన్లను పెట్టుకోవడం, పేమెంట్లు చేయడం, సర్టిఫికెట్ల ప్రింటౌట్లను తీసుకునేందుకు అవకాశం దొరకనుంది. కియోస్క్ల వద్ద వాటిని వాడుకోని సమయంలో సంస్థలు ప్రకటనలు ఇవ్వడానికి వీలుగా అవకాశం కల్పించారు. కియోస్క్లను దూర ప్రాంతాలకు తరలించడం కూడా సులువుగా ఉంటుందని అధికారులు తెలిపారు. తద్వారా ప్రజలు, ప్రభుత్వానికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు అవకాశం దొరకనుంది. మీ సేవాలో కొత్తగా మరిన్ని సర్వీసులను చేర్చారు. గతంలో మీ సేవా సెంటర్ల వద్దకు నేరుగా వెళ్లి అప్లై చేసుకోవాల్సిన క్యాస్ట్, ఇన్కమ్వంటి 9 రకాల సర్టిఫికెట్లనూ యాప్ ద్వారానే పొందవచ్చు. అంతేగాకుండా పిల్లలు దూరం పెట్టిన వృద్ధులకు అండగా ఉండేలా కూడా మీ సేవా యాప్ ద్వారా సేవలను అందించనున్నారు. వ్యవసాయ రుణాల మాఫీ, బోనస్, ఇతర సమాచారాన్ని యాప్ ద్వారా తెలుసుకోవచ్చు.

**తక్కువ ధరకే ఇంటర్నెట్**

తక్కువ ధరకే ఇంటింటికీ ఇంటర్నెట్ను అందించే టీ ఫైబర్ సర్వీసులను ప్రభుత్వం ప్రారంభించింది. పైలట్ ప్రాజెక్టుగా మూడు జిల్లాల్లోని మూడు గ్రామాల్లో 4 వేల ఇండ్లకు ఇంటర్నెట్ అందించనుంది. దానితో పాటు కేబుల్ టీవీ ప్రసారాలనూ అందించనుంది. పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్, సంగారెడ్డి జిల్లా సంఘంపేట,



నారాయణపేట జిల్లా మద్దూరు గ్రామాల్లో టీ ఫైబర్ నెట్ సేవలను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అక్కడి ప్రజలతో ఆయన వర్చువల్గా మాట్లాడారు. కాగా, ఈ గ్రామాల్లో వచ్చే స్పందన ఆధారంగా రాష్ట్రమంతటికీ టీఫైబర్ నెట్ సేవలను విస్తరించనున్నారు.

**వ్యవసాయ వృద్ధికి అడెక్స్ డిజిటల్ ప్లాట్ఫామ్: శ్రీధర్ బాబు**

నూతన ఆవిష్కరణలు, స్వయం సమృద్ధి, ప్రజా పాలనను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్బాబు చెప్పారు. జాతీయ భద్రత, డ్రగ్స్ కట్టడి, వ్యవసాయ రంగాలకు సంబంధించి పలు ఒప్పందాలూ జరిగాయని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత వృద్ధి చేసేందుకు అగ్రికల్చర్డేటా ఎక్స్ఛేంజ్ (అడెక్స్) అనే డిజిటల్ ప్లాట్ ఫామ్ ను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. వ్యవసాయ రంగంలో సమూలమైన మార్పులను తీసుకొచ్చేందుకు అడెక్స్ ఉపయోగపడుతుందన్నారు . దీని ద్వారా వ్యవసాయ రుణాలు పొందేందుకు సులువు అవుతుందన్నారు. అంతేగాకుండా నేలలోని పోషకాల నిర్వహణ, చీడపీడల నివారణ, వ్యవసాయ రికార్డుల నిర్వహణ వంటి వాటిని చేయొచ్చని వివరించారు. ఇందులో భాగంగా అడెక్స్తో హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఒప్పందం కుదుర్చుకుంది. స్మార్ట్ అగ్రి క్రెడిట్ ద్వారా చిన్న, సన్నకారు రైతులకు హెచ్డీఎఫ్సీ రూ.లక్ష వరకు రుణాలను అందించనున్నట్టు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. "యువత డ్రగ్స్, గంజాయికి బానిసలుగా మారుతున్నారు.

ఈ సమస్యకు పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా ఐటీ డిపార్ట్మెంట్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, యునైటెడ్వి కేర్ సంస్థ కలిసి 'మిత్ర' అనే ఏఐ ఆధారిత వాట్సాప్ టూల్ను అభివృద్ధి చేశాయి. దీని ద్వారా విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను అంచనా వేయొచ్చు. ఆయా విషయాలపై తల్లిదండ్రులతో టీచర్లు మాట్లాడి డ్రగ్స్/గంజాయి వినియోగాన్ని తగ్గించేందుకు ఇది దోహదపడుతుంది. హైదరాబాద్లోని వెయ్యి స్కూళ్లలో ఈ ఇనిషియేటివ్ను ప్రారంభిస్తున్నాం అని వెల్లడించారు. జాతీయ భద్రత విషయంలో స్వయం సాధికారత సాధించేందుకు బిట్స్ పిలానీ హైదరాబాద్ సెంటర్ఫర్రీసెర్చ్ఎక్సలెన్స్(సీఆర్ఈఎన్ఎస్)ను ఏర్పాటు చేయనుందని చెప్పారు. డీఆర్డీవో, ఇస్రో, డీఏఈ, పోలీస్, రక్షణ రంగ సంస్థలతో కలిసి ఆ సెంటర్ పనిచేస్తుందని వివరించారు.

జాతీయ భద్రత టెక్నాలజీకి సంబంధించి ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధిని పెంచేందుకు టీవర్క్స్, సీఆర్ఈఎన్ఎస్ కలిసి పనిచేస్తాయన్నారు. ప్రొటోటైప్స్ను తయారు చేయడం దగ్గర్నుంచి మార్కెట్లోకి వాటిని తీసుకెళ్లడం వరకు ఇవి తోడ్పాటునందిస్తాయన్నారు.

## అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు తీవ్ర ఉద్రిక్త

మొదటి పేజీ తరువాయి

వేసుకున్నారు. ఈ క్రమంలో గన్ పార్క్ నుంచి అసెంబ్లీలోకి బయలుదేరారు. గేట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. టీ షర్ట్ ఉంటే అసెంబ్లీలోకి అనుమతించమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలిపారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అసెంబ్లీ గేటు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మొదట కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ ను అరెస్ట్ చేసిన పోలీసులు ఆ తర్వాత ఒక్కొక్కరిగా కేటీఆర్ సహా అందరిని అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు పోలీసులు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఒక్కసారిగా అసెంబ్లీ గేట్ ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఇదిలా ఉంటే తెలంగాణ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ లీడర్లు లేకుండానే ప్రారంభం అయ్యాయి. ఈ సమావేశాల ప్రారంభంలో భాగంగా స్పీకర్ అనుమతితో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఆవస్యకతను వివరించారు.

## ప్రతినెల ఒకరోజు స్వయంగా హాస్టళ్లలో తనిఖీలు చేస్తా

మొదటి పేజీ తరువాయి

నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనతోపాటు ఉన్నతాధికారులంతా ఈ తనిఖీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆరోజు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని, వారితో ముచ్చటిస్తామని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని వసతులు కల్పిస్తామని ఇందుకోసం రూ.5 వేల కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు. గత ఐదేళ్లలో హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని, హాస్టళ్లను పూర్తిగా గాలికి వదిలేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు భారీగా పెంచామని భట్టి విక్రమార్క తెలియజేశారు. అలాగే విద్యార్థుల మధ్య ఎలాంటి బేధాలు లేకుండా అంతా ఒక దగ్గరే చదువుకునేలా రూ.5 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వసతులు ఏర్పాటు చేసి, విద్య అందిస్తామని పేర్కొన్నారు.

## యథావిధిగా గ్రూప్-2 పరీక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో యథావిధిగా గ్రూప్-2 పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు వాయిదా వేయాలని కోరిన అభ్యర్థులకు హైకోర్టులో నిరాశ కలిగింది. గ్రూప్-2, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు ఒకేరోజు ఉన్నందున వాయిదా వేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్పై ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పరీక్షలు వాయిదా వేసేలా ఆదేశాలు ఇవ్వలేమని తెలిపింది. పరీక్షకు వారం ముందు జోక్యం చేసుకోబోమని కోర్టు పేర్కొంది. దీంతో ఈ నెల 15, 16న గ్రూప్-2 పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 783 పోస్టులకు ప్రభుత్వం పరీక్షలు నిర్వహించనుంది. ఈ పరీక్షలకు 5 లక్షల 51 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి. డిసెంబర్ 15న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకూ పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 నుంచి 5.30 వరకూ పేపర్-2, డిసెంబర్ 16న ఉదయం 10 నుంచి 12.30 వరకూ పేపర్-3, అదే రోజు మధ్యాహ్నం 3 నుంచి 5.30 వరకూ పేపర్-4 పరీక్ష జరగనుంది.

## కమర్షియల్ ఏరియాల్లో చెత్త సమస్యకు చెక్




మొదటి పేజీ తరువాయి

ఆదేశించింది. దీన్ని పక్కాగా అమలు చేసేందుకు ఓ యాప్ రూపొందించింది. దీన్ని ఉన్నతాధికారులు మానిటరింగ్ చేయనున్నారు. డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోని షాపులకు ఫైన్లు వేయాలని, అప్పటికీ మారకపోతే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు.

**గ్రేటర్లో 118 కమర్షియల్ రోడ్లు**

గ్రేటర్ పరిధిలో రెండేండ్ల క్రితం వరకు 66 కమర్షియల్ రోడ్లు ఉండగా, మరో 118 ఏరియాలను కమర్షియల్రోడ్లుగా మార్చింది. గ్రేటర్ లో 3 లక్షల కమర్షియల్ భవనాలున్నాయి. ప్రధానంగా పెద్ద పెద్ద హోల్ సేల్ మార్కెట్లు ఉన్న ప్రాంతాల్లో చెత్త భారీగా ఉత్పత్తి అవుతోంది. ఇలాగే మదీనా, సుల్తాన్ బజార్, ట్రూప్బజార్, చెప్పల్ బజాల్, జగదీశ్ మార్కెట్ లాంటి అనేక ప్రాంతాల్లో చెత్త సమస్య ఉంది. ఈ ప్రాంతాల్లో షాపుల ముందు డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకుంటే ఆ చెత్తను స్వచ్ఛ ఆటోల ద్వారా తరలించి సమస్యను తగ్గించాలని బల్దియా భావిస్తోంది.

**త్వరలో యాప్ లాంచ్**

కమర్షియల్ ప్రాంతాల్లో షాపుల ముందు డస్ట్ బిన్ల ఏర్పాటు, చెత్త తరలింపు పర్యవేక్షణ కోసం బల్దియా ప్రత్యేకంగా ఓ యాప్ తయారు చేయించింది. దీన్ని శానిటేషన్ విభాగం అధికారులు పర్యవేక్షిస్తారు. డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకున్నాక వారి వివరాలను యాప్ లో ఎంటర్ చేస్తారు. డస్ట్బిన్లు ఏర్పాటు చేసుకోని వారికి కౌన్సిలింగ్ ఇచ్చిన ప్రతిసారి ఈ యాప్ లో నమోదు చేస్తారు. ఇలా పలుమార్లు చూసిన తర్వాత ఉన్నతాధికారులు జరిమానాలు విధించనున్నారు. అప్పటికీ స్పందించని వారి లైసెన్సులు రద్దు చేసి సీజ్చేస్తారు.


## తెలంగాణ తల్లి విగ్రహంపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ

మొదటి పేజీ తరువాయి

తల్లి విగ్రహం పెట్టాలని, డిసెంబర్ 9న రాష్ట్ర, జిల్లా మండల ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరపాలని పేర్కొంది. ప్రభుత్వం ఆమోదించిన తెలంగాణ తల్లిని అధికారికంగా తెలంగాణ తల్లిగా గుర్తిస్తున్నామని జీవోలో స్పష్టం చేసింది.

**తెలంగాణ తల్లి విగ్రహంపై సీఎం రేవంత్ ఏమన్నారంటే?**

తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీలో సోమవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహంపై మాట్లాడుతూ తెలంగాణ తల్లి అంటే భావోద్వేగం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల శక్తి స్వరూపిణి తెలంగాణ తల్లి. మనల్ని లక్ష్యసాధన వైపు నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. తెలంగాణ నేల స్వేచ్ఛ కోసం పిడికిలి బిగించిన ఉజ్వల జ్వాల. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల శక్తి తెలంగాణ తల్లి. తెలంగాణ తల్లి రూపకల్పనలో సంస్కృతి,



సాంప్రదాయాలను తీసుకొచ్చాం. మెడకు కంటె, గుండు పూసల హారంతో తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరిగింది. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం. ప్రతీ ఏటా డిసెంబర్ తొమ్మిదిన తెలంగాణ తల్లి అవతరణోత్సవం అధికారికంగా నిర్వహిస్తాం. చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలి. సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో విగ్రహం. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. చేతిలో వరి, జొన్నలు, సజ్జలతో తెలంగాణ తల్లి విగ్రహం. పుట్టుక నీది, చావు నీది అన్న కాళోజీ మాటల స్ఫూర్తితో యువత ఉద్యమించింది. అగ్నికీలల్లో దేహాలు మండినా తెలంగాణ సాధన కోసం యువత వెనకడుగు వేయలేదు అని వ్యాఖ్యానించారు.

## జీవో 46 పిటిషన్పై "సుప్రీం కోర్టులో" కీలక మలుపు

మొదటి పేజీ తరువాయి

సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బాధితుల తరపున వాదించిన బృందం లో సుప్రీం కోర్టు సీనియర్ లాయర్ ఆదిత్య సొంది, జీ విద్యాసాగర్, మిథున్ శశాంక్లు ఉన్నారు. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరయ్యారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వలన చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46 ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్నుత తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే.

## యువత దేశాభివృద్ధికి సహకరించాలి

మొదటి పేజీ తరువాయి

ఆధ్యాత్మికత మరియు స్థిరత్వం మధ్య సరైన సమతుల్యతను కూడా ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. దేశంలో సామాజిక అభ్యున్నతికి సాధువుల సహకారాన్ని మోదీ సమర్థించారు. భారతదేశ పురోగమనానికి రామకృష్ణ మిషన్ అపూర్వ సహకారం అందించిందని కొనియాడారు. ప్రపంచంలో భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరకు పనిచేస్తోందని, భారతదేశం యువతకు గొప్ప పాత్ర ఉందని ప్రధాన మంత్రి అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే దృక్పథాన్ని సాధించేందుకు యువత తమ వంతు సహకారం అందించాలని ప్రధాని కోరారు. ప్రధాన మంత్రి రామకృష్ణ మిషన్తో తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు మరియు గుజరాత్లో విపత్తును తగ్గించడంలో, ముఖ్యంగా కచ్ భూకంపం ఇతర వాటితో సహా వారి విలువైన సహకారాన్ని ప్రశంసించారు. స్వామి వివేకానందను ఆధ్యాత్మికతతో పాటు ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి బలమైన వాది అని ఆయన పేర్కొన్నారు.

## దేశ మహిళలకు ప్రధాని నరేంద్ర మోడీ శుభవార్త

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): దేశ మహిళలకు ప్రధాని నరేంద్ర మోడీ శుభవార్త చెప్పారు. బీమా సఖి యోజన పథకాన్ని ప్రారంభించారు. హర్యానాలోని పానిపట్లో ఈ పథకాన్ని సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ పథకంతో ఎల్ఐసీ కంపెనీ మహిళలకు శిక్షణ, ఉపాధి కల్పించనుంది. వచ్చే మూడేళ్లలో రెండు లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేయనుంది. దీని ద్వారా మహిళలు బీమా రంగం గురించి తెలుసుకోవడమే కాకుండా బీమా పాలసీ లను ఎలా అమ్మాలో అనే అంశంపై నైపుణ్యత సాధిస్తారు. దీని ద్వారా వారు ఆర్థికంగా కూడా బలపడతారని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. ముఖ్యంగా బీమా సఖీ యోజన పథకం ప్రాథమిక ఉద్దేశం గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించడం. స్థిరమైన ఆదాయం ఉండేలా చూడటం. గ్రామాల్లో పేద కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థిక భరోసానిస్తూ ఉపాధిని కల్పించడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. మొత్తానికి కేంద్ర ప్రభుత్వం మహిళల సాధికారతలో భాగంగా బీమా సఖీ యోజన పథకం తీసుకురావడంపై మహిళా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## కవులు, కళాకారులకు సీఎం రేవంత్ రెడ్డి తీపి కబురు

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి అభినందించారు. ఫోర్త్ సిటీలో ఎక్కా యాదగిరికి 300 గజాల స్థలంతో పాటు రూ.కోటి నగదు అందజేస్తామని కీలక ప్రకటన చేశారు. ఆయనతో పాటు ప్రముఖ కవులు గూడ అంజయ్య, గద్దర్, గోరటి వెంకన్న, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ సహా మొత్తం తొమ్మిది మంది కవులకు, కళాకారులకు ఫ్యూచర్ సిటీలో 300 గజాల ఇంటి స్థలం, కోటి రూపాయల నగదు అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## ఆర్బీఐ నూతన గవర్నర్గా మల్హోత్రా నియామకం

మొదటి పేజీ తరువాయి

ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం మల్హోత్రాను నియమిస్తూ ప్రకటన విడుదల చేసింది. మల్హోత్రా ఆర్బీఐ 26వ గవర్నర్గా బాధ్యతలు చేపట్టనున్నారు. సంజయ్ మల్హోత్రా మూడేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్గా పదవిలో కొనసాగనున్నారు. ఈయన పవర్, ఫైనాన్స్, టాక్సేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, గనులు మొదలైన అనేక రంగాలలో పనిచేశారు. ప్రస్తుతం మల్హోత్రా ఆర్థిక మంత్రిత్వ శాఖలో కార్యదర్శి (రెవెన్యూ)గా ఉన్నారు. అంతుకుముందు భారత ప్రభుత్వంలోని ఆర్థిక మంత్రిత్వ శాఖ కింద ఆర్థిక సేవల విభాగంలో కార్యదర్శి పదవిని నిర్వహించారు.

## ఢిల్లీ కర్తవ్య పథ్ లో తెలంగాణ శకటానికి దక్కని అవకాశం

మొదటి పేజీ తరువాయి

పరిశీలించి, శకటాలను ఎంపిక చేసే సెరెమోనియల్ కమిటీ మూడో రౌండ్ లోనే తెలంగాణ శకటాన్ని తిరస్కరించింది. ఈసారి జనవరి 26 వేడుకల్లో డెవలప్ మెంట్ అండ్ ట్రెడిషన్ థీమ్ తో శకటాలను ప్రదర్శించాలని నిర్ణయించామని, ఇందులో పాల్గొనేందుకు శకటాల నమూనాలను పంపాలని అన్ని రాష్ట్రాలకు కేంద్ర రక్షణ శాఖ ఆధ్వర్యంలోని సెరెమోనియల్ కమిటీ గత నెలలో సమాచారం ఇచ్చింది. దీంతో శకటాలను ప్రదర్శించేందుకు తెలంగాణ, ఏపీతో సహా 29 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు అప్లై చేసుకున్నాయి. తెలంగాణ నుంచి రామప్ప దేవాలయం, రాణి రుద్రమ దేవి, అడ్వాన్స్ డ్ ట్రైనింగ్ సెంటర్ థీమ్ లతో రూపొందించిన నమూనాలతో రాష్ట్ర ప్రభుత్వ ఐ అండ్ పీఆర్ అధికారులు కమిటీ రెండు మీటింగ్ లకు హాజరయ్యారు. తొలుత రుద్రమదేవి థీమ్కు కొంత సానుకూలంగా స్పందించిన కమిటీ తాజా డెవలప్ మెంట్ ను కూడా జోడించాలని సూచించింది. దీంతో రాష్ట్రంలో ఏడాది పాలన, ఇతర అభివృద్ధి అంశాలను జోడించిన నమూనాతో అధికారులు మూడో మీటింగ్ కు హాజరయ్యారు. కానీ ముందు నుంచే రాష్ట్ర శకటం నమూనాలపై అసంతృప్తితో ఉన్న కమిటీ ఈసారి తెలంగాణ అప్లికేషన్ ను రిజెక్ట్ చేసింది. అందుకే ఈ నెల 5వ తేదీన కమిటీ నాలుగో మీటింగ్ కు ఆహ్వానం పంపలేదని అధికారులు తెలిపారు. అయితే, ఎర్రకోట ప్రాంగణంలో జరిగే భారత్ పర్వ్ లో మాత్రం మన శకటాన్ని ప్రదర్శించేందుకు అవకాశం ఉందని చెప్పారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. కాగా, రిపబ్లిక్ డే శకటాలకు సంబంధించి ఇప్పటివరకు ఏపీ(ఎడికొప్ప బొమ్మల థీమ్)తో పాటు 24 రాష్ట్రాలు నాలుగో మీటింగ్ వరకు అర్హత సాధించాయి.

**గతేడాది సీఎం రేవంత్ చొరవతో చాన్స్**

గతేడాది తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రం నుంచి శకటం నమూనాను పంపేందుకు అవకాశం దక్కలేదు. దీంతో కర్తవ్య పథ్ పై తెలంగాణ శకటాన్ని ప్రదర్శించేలా చూసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. రాష్ట్ర పోరాట పటిమ, చరిత్రను చాటేందుకు అవకాశం ఇవ్వాలని రక్షణ శాఖకు విజ్ఞప్తి చేశారు. సీఎం విజ్ఞప్తి మేరకు రాష్ట్ర శకట నమూనాను పరిశీలించిన సెరెమోనియల్ కమిటీ ఓకే చెప్పింది. అలా గతేడాది 'మదర్ ఆఫ్ డెమోక్రసీ' థీమ్ తో తెలంగాణ శకటాన్ని ప్రదర్శించింది. అయితే రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి మూడు సార్లు మాత్రమే రాష్ట్ర శకటాన్ని ప్రదర్శించేందుకు అవకాశం దక్కింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆల్ ది బెస్ట్ డియర్ సిఎం!

పడి లేచిన కెరటంలా కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చి తానూ ముఖ్యమంత్రి కాగలిగాడు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో కొత్త జవసత్వాలను ఇవ్వడమే కాదు, జాతీయ స్థాయిలో కూడా ఆ పార్టీకి అదనపు బలం చేకూర్చాడు రేవంత్ రెడ్డి తన నాయకత్వ పటిమతో. రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ కీలక ఘట్టాలను ఇప్పుడు గుర్తుచేసుకోవడం సముచితం. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సరిగ్గా నిన్నటికి ఒక ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించింది, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ఎటువంటి పనులు చేయగలిగింది అన్న చర్చ జరగడం సహజం. మహిళలకు ఉచిత ప్రయాణంతోపాటు, రైతులకు రుణమాఫీ చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన ప్రధాన విజయం. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది రైతుల రుణాలను మాఫీ చేయడానికి సుమారు రూ.20 వేల కోట్లు ఖర్చు చేశారు. ఎన్నికల హామీలు అయిన పేదలకు 200 యూనిట్ల విద్యుత్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల రూపాయలకు పెంపు, వరికి ఐదు వందల రూపాయల బోనస్, రాష్ట్రంలో ఐటిఐలను ఇప్పటి అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దటానికి టాటా టెక్నాలజీస్ తో ఒప్పందం మరో మంచి ముందడుగు. ముఖ్యమంత్రి కాళ్లలో కట్టెలు పెట్టేవాళ్ళు సొంత పార్టీలో కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి తరచూ ముఖ్యమంత్రులను మార్చే అలవాటు ఉంది కాబట్టి రేవంత్ ఓటర్లనే కాకుండా కేంద్ర నాయకత్వాన్ని కూడా సంతుష్టులను చేస్తున్నారా లేదా అని రాజకీయ పరిశీలకులు అంచనా వేసే ప్రయత్నం చేస్తున్నారు.

2015 జూలై మొదటి వారంలో హైదరాబాద్ పాతబస్తీలోని చంచల్ గూడ జైలు నుంచి ఎత్తైన జూబ్లీహిల్స్ ప్రాంతంవరకు ఒక భారీ ర్యాలీ జరిగింది. దారి పొడవునా 'టైగర్ రేవంత్ అ న్నా!' అనే నినాదాలు మార్మోగాయి. తెలుగుదేశం పార్టీ గు ర్తు కలిగిన పచ్చ జెండాలు హైదరాబాద్ పురవీధుల్లో రెపరెపలాడాయి. అప్పటికే తెలంగాణా విడిచి వెళ్ళిపోయిన పక్క రా ష్ట్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇది చూసి ఉంటే బహుశా పొరపాటున తెలంగాణా వదిలి వచ్చేశానా అని క్షణంపాటు చింతించేటంతటి కోలాహలం. నగరం ప్రధాన కూడళ్ళలో రేవంత్ రెడ్డి ఫొటోలతో హోర్డింగులు, పోస్టర్లు వెలిశాయి. శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఒక టీఆర్ఎస్ శాసనసభ్యుడి చేత తమకు అనుకూలంగా ఓటు వేయించుకునేందుకు చంద్రబాబు నాయుడు ప్రే రణ మేరకు రేవంత్ రెడ్డి డబ్బు ఎర చూపారన్న ఆరోపణ మీద అరెస్ట్ అయి నెలరోజులు జైలులో ఉండి బెయిల్ మీద విడుదల అయిననాటి దృశ్యాలు అవి. అప్పటికి ఆయన తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు. భవిష్యత్తు తమ కళ్ళ ముందు కనిపించిందా అ న్నట్టు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, రేవంత్ రెడ్డి అభిమాను లు దిక్కులు పిక్కటిల్లేలా రేపటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని నినాదాలు చేసారు. దీనిని ఒక వర్గం మీడియా వెక్కిరించింది కూడా. రేవంత్ రెడ్డి రాజకీయంగా 'ఖతం' అయినట్టేనని జో స్యాలు కూడా చెప్పింది. ఈ సంఘటన జరిగి దాదాపు 10 సంవత్సరాలు గడిచాయి. ఆనాటి అభిమానుల జోస్యం ఫలిం చి మాత్రమే ఆయన ముఖ్యమంత్రి కాలేదు. దాదాపు ఎనిమిదేళ్ళు ఆయన ఒక బలమయిన ప్రాంతీయశక్తి, తెలంగాణా రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్యమసంస్థ అయిన తెలంగాణా రాష్ట్ర సమితికి ఎదురు నిల్చి నానా ఇబ్బందులూ పడ్డాడు. ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్ లో 2018 ఎన్నికల్లో అష్ట దిగ్బంధనం చేసి ఓడించారు. కాంగ్రెస్ లో చేరి పార్టీలో అంతర్గత సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొని, పరిష్కరించుకుని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడయి, ఆ వెంటనే వచ్చిన లోకసభ ఎన్నికల్లో దేశంలోనే అత్యంత ఎక్కువ జనాభా కలిగిన మల్కాజిగిరి స్థానం నుండి ఎన్నికై పార్లమెంటుకు వెళ్ళారు. పడి లేచిన కెరటంలా కాంగ్రె స్‌ను అధికారంలోకి తీసుకొచ్చి తానూ ముఖ్యమంత్రి కాగలిగాడు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో కొత్త జవసత్వాలను ఇవ్వడమే కాదు, జాతీయ స్థాయిలో కూడా ఆ పార్టీకి అదనపు బలం చేకూర్చాడు రేవంత్ రెడ్డి తన నాయకత్వ పటిమతో. రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ కీలక ఘట్టాలను ఇప్పుడు గుర్తుచేసుకోవడం సముచితం. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సరిగ్గా నిన్నటికి ఒక ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్ర భుత్వం ఏం సాధించింది, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ఎలాంటి పనులు చేయగలిగిందన్న చర్చ జరగడం సహజం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడా ది పూర్తయినా పరిపాలన జరిగింది మాత్రం ఆరు నెలలే అని చెప్పుకోవాలి. లోకసభ ఎన్నికల కోడ్, అనూహ్యంగా వచ్చిపడిన తీవ్ర వరదల కారణంగా మొదటి ఆరు మాసాలు ప్రభుత్వాన్ని పరుగులు తీయించలేక పోయారన్నది వాస్తవం. అధికారంలోకి వచ్చిన వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే మొదటి హామీని అమలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తోందని, అయితే గత ప్రభుత్వం తీసుకున్న రుణాలకు వడ్డీ రూపంలో రూ. 6500 కోట్లు చెల్లిస్తున్నట్టు ఇటీవల ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి చెప్పారు. మహిళలకు ఉచిత ప్రయాణంతోపాటు, రైతులకు రుణమాఫీ చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన ప్రధాన విజయం. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది రైతుల రుణాలను మాఫీ చేయడానికి సుమారు రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశారు. ఎన్నికల హామీలు అయిన పేదలకు 200 యూనిట్ల విద్యుత్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల రూపాయలకు పెంపు, వరికి ఐదు వందల రూపాయల బోనస్, రాష్ట్రంలో ఐటిఐలను ఇప్పటి అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దటానికి టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం మరో మంచి ముందడుగు. రేవంత్ రెడ్డి తీసుకున్న మంచి నిర్ణయాల్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు.. దీనికి దేశంలోనే ఎంతో పేరున్న మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్ చేయటం మరొకటి. ఒక మంచి పాజిటివ్ వైబ్రేషన్స్ తీసుకురావటానికి ఇది ఉపయోగపడింది.

# స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ పోరాటం

**– భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్**

హనుమకొండ, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): విజయ్ దివస్ సందర్భంగా సోమవారం రోజున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో ని నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష, స్వరాష్ట్ర సాధన మలిదశ ఉ ద్యమానికి, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు, అమరుల త్యాగాల వలన దిగివచ్చిన నాటి కేంద్రం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన, కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, కార్పొరేటర్ సోదా కిరణ్, వరంగల్ పశ్చిమ



నియోజకవర్గం కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్, నాయకులు సుంచు కృష్ణ, సదాంత్, ఇస్మాయిల్, రవీందర్రావు, రామ్మూర్తి వీరస్వామి మనోహర్, రమేష్, రాజశేఖర్, రఘు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాజిపేట్ బీఆర్ఎస్ నాయకుల ధర్నా

డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): మన ఢిల్లీ రాజధాని లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బి. ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఢీల్లిలోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ కాజిపేట్ సమస్యలపై కేంద్రప్రభుత్వం కాజిపేట్ సమస్యల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ మంజూరు అనేక సార్లు అన్ని వర్గాల ప్రజలతో ఎన్నో ఉద్యమాలు చేసి సాధించాకున్న ఈ తరుణంలో ఈ పార్లమెంట్ సమావేశాలలోనే విధి విధానాలు ప్రకటించాలని అలాగే కాజీపేట జంక్షన్ ను డివిజన్ గా మార్చాలని రైల్వే స్ట్రీట్ వెండర్స్ కు స్టేషన్ ముందు స్థలంలో దుకాణ సముదాయాలు ఏర్పాటు చేయాలి, అలాగే రైల్వే స్టేడియంలో బస్టాండ్ స్థలాన్ని కేటాయించాలి బోడగుట్ట ప్రజలకు ఫుటోవర్ బ్రిడ్జినిర్మించాలని కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే 60 శాతం ఉ ద్యోగాలు ఇవ్వాలి అని కోరుతూ పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ చీఫ్ విప్ బి ఆర్ యస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ఈ పార్లమెంట్ సమావేశంలో ప్రకటించాలని




లేని యెడల అన్ని వర్గాల ప్రజలతో గల్లీ నుండి ఢిల్లీ దాక పోరాటంను ఉధృతం చేస్తామని తెలియజేసినారు ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ 47వ డివిజన్ బిఆర్యస్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్ శిరుమల్ల దశరథం 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనుకరాజ్, అఫ్జాల్, కోంద్ర శంకర్, హుస్సేన్, సుంచు అశోక్, బరిగేల వినయ్ రాబర్ట్ జోసఫ్ లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిశీలించాలి

**– అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 9 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఇన్చార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీర బ్రహ్మచారి, జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలలో వారికి కేటాయించిన పనులు షెడ్యూలు ప్రకారం ధాన్యం కొనుగోలు, వసతి గృహాలు తనిఖీ, తదితర అభివృద్ధి పనులపై నిత్యం తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆయన సూచించారు, ఈ సోమవారం వివిధ సమస్యలపై ఈ క్రింది విధంగా దరఖాస్తు చేసుకున్నారు, గార్ల మండలం, కోట్యా నాయక్ తండాకు చెందిన బి.హేమలత, తనకు కంటిచూపు సమస్య ఉందని, ఏదైనా చిన్న ఉద్యోగం ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు, తొర్రూరు మండలం, గుర్తుర్ కు చెందిన బోర్ర జ్యోతి, తన భర్త చనిపోయాడని తనకు ఒంటరి మహిళ పెన్షన్, ఏదైనా ఉ పాధి కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు, మహబూబాబాద్ మండలం, హనుమంతరావు నగర్ కు చెందిన కే.ఏలీషా, తనకు స్కాలర్షిప్ ఇప్పించుటకు దరఖాస్తు చేశారు, మహబూబాబాద్ 30వ వార్డుకు చెందిన కొమురు నారాయణ, మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ ఇప్పించుటకు దరఖాస్తు చేశారు, గూడూరు మండలం అయోధ్య పురం గ్రామానికి చెందిన ఏ దేవేందర్, మల్లేష్, భీష్మాచారి, వెంకన్న, తమకు డబుల్ బెడ్ రూమ్ నిర్మించుకున్న సంబంధించి డబ్బులు నేరుగా విచ్చుటకు దరఖాస్తు చేసుకున్నారు, మహబూబాద్ పట్టణానికి చెందిన కొమిర బండ్లీన , తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు, చిన్న గూడూరు కు చెందిన



గంగాధర దేవేందర్, తనకు ప్రధానమంత్రి విశ్వకర్మ రుణము మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు, కంబాలపల్లి కి చెందిన తాటి వెంకటరెడ్డి తన పేరు మీద క్రాప్ లోన్ రుణమాఫీ వర్తింపజేయాలని దరఖాస్తు చేశారు, నెల్లికుదురు మండలం కచికల్ కు చెందిన ముత్యాల స్వరూప తనకు ఉచిత కరెంటు జీరో బిల్లు పథకాన్ని వర్తింపచేయాలని దరఖాస్తు చేసుకున్నారు, గార్ల మండలం బుద్దారం కు చెందిన బానోత్ రాజు, తాను వికలాంగుడనని తనకు నిన్ను నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు, అన్ని విభాగాలకు కలిపి మొత్తం దరఖాస్తులు (136 ) వచ్చాయని తెలిపారు, ఈ ప్రజావాణి కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, జెడ్పి సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బీ ఈ ఈ భీమ్లా నాయక్, డి ఏ ఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, మెప్మా పిడి బి.విజయ, సిపిఓ సుబ్బారావు, డిహెచ్ఓ జినుగు మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెడ్ ప్లస్, ఎల్.ఐ.సి లో ఉద్యోగ అవకాశాలు

**జిల్లా ఉపాధి అధికారి టి. రజిత**

మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 9 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, హైదరాబాద్ మెడ్ ప్లస్ నందు, ఎల్.ఐ.సి మహబూబాబాద్ నందు వివిధ పోస్టులకు గాను అర్హత కల్గిన నిరుద్యోగ స్త్రీ, పురుష అభ్యర్థులకు ఉ ద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 11.12.2024 న జిల్లా ఉ పాధి కార్యాలయంలో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత తెలిపారు. అభ్యర్థులు ఎస్.ఎస్.సి, డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, డిగ్రీ, ఆ పైన విద్యార్హతలు కలిగి 18-30 మధ్య వయసు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు తేది: 11.12.2024 న ఉదయం 10.30 గం. ల నుండి మధ్యాన్నం 2.00 గం.ల వరకు జిల్లా కేంద్రంలోని కురవి రోడ్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్), రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, నందు గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 9666662481, ఎల్.ఐ.సి సాంబమూర్తి అసోసియేట్ - 9440423949 లో సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు చెక్కు పంపిణీ

**– మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్**

ఆత్మకూర్, డిసెంబర్ 09 తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం రోజు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు 1,05,50,000 రూపాయల విలువగల చెక్కును ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్, కమిషనర్ శశిధర్ స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం జరిగింది. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇట్టి



కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ విజయభాస్కర్ రెడ్డి మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది ఆఫీస్ అధికారులు ఆర్పీలు శానిటైజేషన్ వాటర్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన

మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 9 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ పట్టణంలోని అనంతారం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ ఫార్మసీ మహిళా కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సిద్ది వీరేశంమరియు జిల్లా కోఆర్డినేటర్ జాక్వలైన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వప్న మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కళాశాలలో సీటు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఫార్మసీ విద్యలో ఉ న్నతంగా ఎదగాలని సూచించారు. అనంతరం ప్రొఫెసర్ సిద్ది వీరేశం, జిల్లా కో.ఆర్డినేటర్ జాక్వలైన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, ఫార్మసీ విభాగం ప్రపంచంలోనే ప్రథమస్థానంలో ఉందని కొనియాడారు. మరియు విద్యార్థులు ఉ త్సాహంగా అన్ని పోటీ పరీక్షలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామంలో నూతన బిజెపి బూత్ కమిటీల ఏర్పాటు.



పెద్దమందడి, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో మాజీ బిజెపి బూత్ అధ్యక్షులు ఏర్పుల రాములు యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా బిజెపి బూత్ కమిటీ సభ్యులను నియమించడం జరిగింది. బిజెపి బూత్ ప్రధాన అధ్యక్షుడిగా టంకరి రాజు యాదవ్ గ్రామ బిజెపి ప్రధాన కార్యదర్శి నక్క ఉదయ్ యాదవ్. గ్రామ లాభర్తి ప్రాముఖ్ గా నక్క సతీష్ యాదవ్. గ్రామ మన్ కి ప్రాముఖ్ గా రాసానీ పురుషోత్తం. గ్రామ వాట్సప్ ప్రాముఖ్ గా నక్క కురుమూర్తి యాదవ్ లు నియమించాబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దమందడి మండల అధ్యక్షుడు కావలి తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి రాముడు పాల్గొన్నారు. కావలి తిరుపతయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో ప్రతిఒక్కరికీ చేరుకునేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఆర్. కృష్ణ కుమార్, ఆర్.కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.


# క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి



**ఎంఈఓ ఇంజమూరి కాటయ్య**

పాలకవీడు, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు, మానసికల్లాసాన్ని కలిగిస్తాయని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు. సీఎం కప్ గ్రామ స్థాయి క్రీడా పోటీలను స్థానిక జడ్పీహెచ్ఎస్ లో సోమవారము ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా తాసిల్దార్ కమలాకర్, ఎంపీడీవో లక్ష్మి హాజరైనారు ఈ సందర్భంగా ఎంఈఓ ఇంజమూరి కాటయ్య మాట్లాడుతూ క్రీడా పోటీలలో ప్రతి ఒక్కరూ గెలుపు, ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే పట్టుదలతో పాటు , సాధననే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి సుభాషిని ఉపాధ్యాయులు ఉ పేందర్, స్వప్న, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, నాగేశ్వరరావు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత




దేవరకద్ర ,డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో అశోక్ లైలాండ్ వాహనంలో తరలిస్తున్న 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు వాహనం స్వాధీనం చేసుకొని డ్రైవర్ విచరించగా లక్ష్మీనారాయణ తండ్రి పేరు వెంకటేష్ యజమాని ఎరుకలి బాలస్వామి చెప్పడంతో అక్రమ రేషన్ బియ్యాన్ని వెంటనే సివిల్ సప్లై ఆఫీసర్ వేణు పంచనామ నిర్వహించి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**- న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి**

**- రాపోలు నవీన్ కుమార్**




సూర్యాపేట, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధికరించి వారికి పే స్కేల్ అమలు చేయాలనీ రాపోల్ నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా నేరేడుచెర్ల మండల శాఖ చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్ష సమ్మెకు హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ నేత రాపోలు నవీన్ కుమార్ వారినీ కలిసి మద్దతు తెలిపి మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీరికి పే స్కేల్ వెంటనే ప్రభుత్వం అమలు చేయాలన్నారు. మహిళలకు ప్రసుతి సెలవులు కేటాయించాలని వారు చేసే న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటేనే తీర్చాలని వారిని తక్షణమే రెగ్యులర్ చేయాలని అన్నారు. ఈ నిరసన దీక్షలో యంఐ యస్ ప్రతాప్ సిఆర్పి లు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, పద్మ, ఎల్ డిఎ నాగేందర్, ఏఆర్ టీ ఎడ్యుకేషన్ నాగేష్ శ్రీనివాస్, వర్క్అర్ ఎడ్యుకేషన్ విజయ కోటమ్మ, సబియా, పిఈటి భాస్కర్ ఉపాధ్యాయులు, బీఆరెస్ నాయకులు పల్లెపంగ నాగరాజు జీలకర్ర రామస్వామి, రమావత్ అశోక్ నాయక్ వాడపల్లి నగేష్ షేక్ హస్సేన్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# కె.సి.ఆర్ దీక్షా దివాస వల్లే రాష్ట్రన్నికి నిజమైన విజయ దివాస్

**- సుదీర్ఘ పోరాటం వల్లే డిసెంబర్9 తెలంగాణ ప్రకటన**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**








వనపర్తి నియోజకవర్గం, డిసెంబర్ 9 (తీన్మార్ న్యూస్): కె.సి.ఆర్ సుదీర్ఘ పోరాటం 11రోజుల ఆమరణ దీక్ష వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రకటన డిసెంబర్ 9న వెలువడిందని ఎవరి దయాధాక్షిణ్యాల వల్లగాని రాలేదని కె.సి.ఆర్ పోరాట అర్హత, దక్షత వల్లనే రాష్ట్ర ప్రకటన వెలువడిన రోజు కాబట్టి ఈరోజు విజయ దివాన్ జరుపుకుంటున్నామని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. దీక్షా దివాస్ రోజు సందర్భంగా నిరంజన్ రెడ్డి గోపాల్ పేట మండల కేంద్రంలో తెలంగాణతల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ మరియు అమరవీరులు పోలీస్ కిష్టయ్య,యాదయ్య,సువర్ణ తదితరులకు నివాళులు అర్పించారు. కె.సి.ఆర్ 14 ఏండ్ల సుదీర్ఘ పొర్రటంతో రాష్ట్రాన్ని సాధించి అధికారం చేపట్టి తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం చేపట్టి అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెట్టా రని అన్నారు. రెండు తరాల పోరాటం తర్వాత మూడవ తరం కె.సి.ఆర్ నాయకత్వములో సాధించుకున్న తెలంగాణ చేజారి నేటికీ సంవత్సరం అయ్యిందని నేటి పాలకులు 100రోజుల్లో చేస్తామన్న హామీలు సంవత్సరం అయినా నెరవెరక ప్రజలు నానా గోసపడుతున్నారని అన్నారు. తెలంగాణ లక్ష్యాలు నెరవేర్చుకొనుటకు మరో ఉద్యమం చేయాల్సిన ఆవశ్యకత మళ్ళీ ఏర్పడిందని తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండి కె.సి.ఆర్ గారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. డాక్టర్.అంబేద్కర్ కి నిరంజనుడి ఘన నివాళులు. గోపాల్ పేట మండల కేంద్రంలో నూతనంగా ఆవిష్కరించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా జ్యోతిరావు పూలే, జాగ్జీవన్ రామ్ గార్లకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి, గోపాల్ పేట పట్టణ, మండల నాయకులున్నారం

# జిల్లాలో ఘనంగా సోనియా గాంధీ జయంతి వేడుకలు



వనపర్తి, డిసెంబర్ 9 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.శ్రీమతి సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్,వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , మైనార్టీ నాయకులు ఎండి రహీం , మున్సిపల్ కౌన్సిలర్స్ పాల్గొన్నారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా వారి చిత్రపటం ముందు భారీ కేకు కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు కేకుని తినిపించుకుంటూ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఆరు శతాబ్దాల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి నేటి తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కారణమైన శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది శ్రీమతి సోనియా గాంధీ గతంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి శ్రీమతి సోనియా గాంధీ ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్న కూడా ఆమె ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసి మన్మోహన్ సింగ్ ని ప్రధాన మంత్రిగా చేయడం జరిగింది అలాంటి గొప్ప మనసున్న వ్యక్తి శ్రీమతి సోనియా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్ నక్క రాములు జయసుధ మధు గౌడ్ సుమిత్ర యాదగిరి విభూతి నారాయణ సత్యమ్మ శరవంద చంద్రకళ ఎల్ఐసి కృష్ణ నందిమల్ల భువనేశ్వరి శ్యామ్ జంపన్న వినోద్ గౌడ్ పాషా నాయక్ పార్లమెంట్ మైనార్టీ ఇన్చార్జ్ ఎండి రహీం ఎస్ ఎల్ ఎన్ రమేష్ మాజీ కౌన్సిలర్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కృష్ణబాబు యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి టిపి సిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వల్య నాయక్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్ లతీఫ్ ఉద్యమకారుడు డాక్టర్ లతీఫ్ ఎస్.కె ఆరిఫ్ వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్ చుక్క రాజు రంజిత్ కుమార్ ఆర్ పి రవి సాగర్ బాలరాజ్ గౌడ్ శేఖర్ రెడ్డి సోమ్నాథ్ కందికోట శ్రీను చీర్ల ఆంజనేయులు జమీల్ కార్తీక్ రఘు యాదవ్ మన్సూర్ ఆలీ ముఖిత్ జాంగిర్ అస్లాం విశ్వం బాబురాజు సుబ్రహ్మణ్యం జీజే ఆదిత్య బాబు కూరగాయల రవి రాములు యాదవ్ శివ గౌడ్ సమీర్ శ్రీకాంత్ వసీం తిరుపతి అయుబ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడన్నారు.

# మానవ హక్కుల వేదిక 10వ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ



సూర్యాపేట, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 14,15వ తేదీల్లో అనంతపురంలో జరిగే ఉభయ తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల వేదిక 10 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అక్కేనపల్లి వీరాస్వామి లు మాట్లాడుతూ ప్రతి మనిషికీ ఒకే విలువ అని బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన పిలుపుని మా సంస్థ మూడవ మహాసభలోనే అంతర్లీనం చేసుకుందని బుద్ధుడి నుండి అంబేద్కర్ వరకు మానవహక్కుల దేశీయ మూలాలు వెతుక్కుంటూ, దేశ విదేశాలలో జరిగే హక్కుల ఉల్లంఘనలను ప్రశ్నించడం, వాటి గురించి పోరాడడం మానవ హక్కుల ఉద్యమ కర్తవ్యం అన్నారు. ఆ కర్తవ్యాన్ని ఈ మహాసభలలో పునరుద్ఘాటిస్తామన్నారు. ఈ మహా సభల్లో వక్తలు ప్రధానంగా కుల గణన ఎందుకు అవసరం,బస్తర్ లో మానవ హక్కుల ఉల్లంఘనలు, ఎన్ఈపి 2020: కాషాయికరణ, కార్పొరేటీకరణ అంశాలపై ఎస్.ఎన్. సాహు, సామాజిక విశ్లేషకులు మాజీ రాష్ట్రపతి కె.ఆర్. నారాయణ ఓఎస్టి,మాలిని సుబ్రహ్మణ్యం, స్వతంత్ర విలేఖరి,కొప్పర్తి వెంకట రమణమూర్తి, చరిత్ర విశ్రాంత అధ్యాపకులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చింతామల్ల గురువయ్య,బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాంద్ర మల్లయ్య యాదవ్, న్యాయవాదులు దరావత్ వీరేష్, బి.గోపి, కె.చంద్రకాంత్, బి.వేణు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





హనుమకొండ, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): ఏఐసిసి అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ 60 ఏండ్ల తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మన అమ్మ సోనియమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు, 125 ఏళ్ళ చరిత్రగల కాంగ్రెస్ పార్టీకి అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన వారిగా ఆమె చరిత్ర సృష్టించారు. దేశ సమగ్రత గురించి తన ప్రాణాలు విడిచింది ఆమె అత్త, దేశంలో ఉగ్ర వాదులను అరి కట్టే క్రమంలో తన ప్రాణాలు విడిచిన భర్త రాజీవ్ గాంధీ గారు అలాంటి కుటుంబంలోంచి వచ్చిన సోనియా గాంధి. రెండు సార్లు ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చిన కూడా సోనియా గాంధీ ప్రధాన మంత్రిపదవి చేపట్టకుండ తృణప్రాయంగా వదిలి వేసినటువంటి మహనీయురాలు యూపీఏ, జాతీయ సలహా సంఘాల అధ్యక్షురాలిగా, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, సమాచార హక్కు చట్టాల అమలులో ముఖ్యపాత్ర పోషించారు సోనియా. ఆమె నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ 2009లో సారస్వత ఎన్నికల్లో గెలిచి, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీదెర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు సయ్యద్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ నసీం జహాన్, ఏ. నాగరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, నల్ల సత్యనారాయణ, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బొంత సారంగం, గుంటి స్వప్న, నసీర్, డివిజన్ అధ్యక్షులు తక్కలపల్లి మనోహార్, మహమ్మద్ జాఫర్, ఏ. శివాజీ,. శ్రీధర్ యాదవ్, వల్లపు రమేష్, బి. శ్రీధర్ యాదవ్, కొండా నాగరాజు, షేక్ అజ్గర్, అన్నేశ్వరపు సురేందర్, ఎబోయిన ప్రభాకర్, తాళ్ళపల్లి మేరీ, మండల సమ్మయ్య, సయ్యద్ అజ్గర్, సంసాని వంశీ, కిశోర్ తదితరలు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ వ్యవస్థలో మారుపు అనేది రావాలి

## సైబర్ సెక్యూరిటి డిజిటల్ మీడియాపై అవగాహన



కాజీపేట, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): బాలవికాసలో మాడ్రన్ అవేర్ నెస్ సొసైటీ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్ లకు సైబర్ సెక్యూరిటి డిజిటల్ మీడియా అవగాహన కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైం ఏ.సి.పి విజయ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ లకు చట్టపరమైన గుర్తింపు హక్కు, సమాన అవకాశాలు మరియు ఉపాధిలో వివక్షత లేని హక్కు, గృహ ప్రవేశం, విద్యలో సమానత్వం, ఉంటుందని, మరియు వారిపై ఎలాంటి వివక్ష లేకుండా వారు సమాజంలో అన్ని అభివృద్ధి ఫలాలు పొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు తెలిపారు. సామాజిక వేత్త ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ అడ్వైజర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ వ్యవస్థలో మారుపు అనేది రావాలి, గతంలో కంటే ఇప్పుడు ట్రాన్స్ జెందర్లకు రాష్ట్ర ప్రభుత్వం వారికీ అవకాశాలను కల్పించడం జరిగింది. మొన్నటికి మొన్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు ట్రాన్స్ జెండార్లను హెూం గార్డ్ గా నియమించడం జరిగింది. ఇలాంటి మరెన్నో అవకాశాలు ఈ రాష్ట్రప్రభుత్వం కల్పించాబోతుంది. ఇంలంటే సమూల మార్పులు జరిగేం క్రమంలో మీరు ఈ బెగ్గింగ్ విధానాన్ని విడిచి పెట్టి మీకు సమాజంలో ఒకే పేరు తెచ్చుకోవాదానికి ప్రయతిన్చాలై. అతి త్వరలో ప్రతి నియోజకవర్గంలో శాసన సభ్యులను కలిసి నియోజకవర్గంలో ఎంతమంది ట్రాన్స్ జెండార్లు ఉన్నారు వారికీ ఏం వసతులు కావాలో తెలుసుకుందామని అన్నారు. ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ స్టేట్ ప్రెసిడెంట్ లైలా మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికి సమాన హక్కులు ఉంటాయని మన రాజ్యాంగం మనకు చెబుతోంది. ఇక్కడ వ్యక్తి అనే పదం ఆడ మగకు మాత్రమే కాదని ట్రాన్స్ జెండర్లకు వర్తిస్తుందని, దేశంలో ప్రతి ఒకరికి ఉపాధి విద్యా ఆరోగ్య సంరక్షనతో పాటు అన్ని పౌర హక్కులు ఉంటాయని. కాబట్టి ఈ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పలక వర్గ సభ్యుఔ బిళ్ళ రమణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రంజిత, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

# ఘనంగా జాన్ పహాడ్ దర్గాలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



పాలకవీడు, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ దర్గాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత,భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధి 78వ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, మాజీ జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారావు జాన్ పహాడ్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధి జన్మదిన వేడుకలు జరుపు కోవడం చాలా సంతోషకరమని, అరవై సంవత్సరాల పోరాటం, నాలుగు కోట్ల ప్రజల కలలను నెరవేర్చిన సోనియమ్మ కు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ తరపున జాన్ పాక్ షాహిద్ బాబాను వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేసి కార్యకర్తలు, ప్రజల సమక్షంలో కేక్ కట్ చేస్తున్నామని, సోమవారం వారి పుట్టినరోజు తోపాటు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లిగా వారికి తెలంగాణ రాష్ట్రం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నీమా నాయక్, షరీఫ్, ఎంపిటీసీ ల ఫోరం అధ్యక్షులు మీసాల ఉపేందర్, మహిళా కాంగ్రెస్ జ్యోతి, బీసీ సెల్ నాగయ్య, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఐటీ సెల్ శేషు, తండా అధ్యక్షుడు శోభన్, మండల కార్యదర్శి మధు నాయక్ నాయకులు సుబ్బు గౌడ్, టైలర్ బాలసైదా, రాము, చరణ్, ఎస్ కే సైదులు, రాణి, ఉమా, దావీద్ ప్రేమ్ కుమార్, రమేష్ సీతయ్య, వీరారెడ్డి, సైదులు మల్లేష్, వై శ్రీనివాస్ సాంబయ్య, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె




పాలకవీడు, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేటి నుండి సమ్మె చేస్తున్నామని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని మండల వనరుల కేంద్రం వద్ద ఎస్ ఎస్ ఏ సిబ్బంది ఐక్యంగా నిరసనకు దిగినారు. తమకు కనీస వేతనము మినిమం టైం స్కేల్ ,ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము అని డిమాండ్ చేశారు. గత ఇరవై సంవత్సరాలుగా అతి తక్కువ వేతనముతో ప్రభుత్వము శ్రమదోపిడికి పాల్పడుతుందని ఆవేదన వ్యక్తపరచడం జరిగింది. అందుకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలోని ఎస్ఎస్ఎ సభ్యులందరూ నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నాము అని తెలిపారు . ఇట్టి నిరసన కార్యక్రమంలో ఎస్ ఎస్ ఏ మండల అధ్యక్షుడు బండవత్ . మాగ్తా నాయక్, ప్రధాన కార్యదర్శి బి. కరుణాబాయి, ఉపాధ్యక్షురాలు కే. స్రవంతి, కోశాధికారి వెంకటేశ్వర్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి. సుజాత సిఆర్పి రాథోడ్ పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ఆత్మకూర్, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్థానిక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఇందిరాగాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి కార్యకర్తలు నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు రహమతుల, మాజీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



తులసిరాజ్ యాదవ్ పార్టీ నాయకులు గాలి పంపు శ్రీనివాసులు గణేష్ ముదిరాజ్ పండ్ల బుచ్చన్న రఘు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

పరకాల, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): భారత జాతీయ కాంగ్రెస్ నాయకురాలు, తెలంగాణ తల్లి సోనియా గాంధీ 79వ జన్మదినం పురస్కరించుకొని హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల –జెమిని ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని సి.ఎస్.ఐ బేతెల్ అనాధాశ్రమంలో అనాధ పిల్లలకు, కేక్ కటింగ్ చేసి, పండ్లు, బ్రెడ్ పంపించేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 ఏళ్ల గాయాలను మాన్పుతు, ఆరు దశాబ్దాల స్వరాష్ట్ర కలను నిజం చేస్తూ, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మన తెలంగాణ ప్రదాత,తల్లి సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారు అని, తెలుపుతూ సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు అలాగే తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్ గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తెలంగాణ అభివృద్ధికై పాటుపడుతున్నారని ఇందిరమ్మ రాజ్యాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. మరియు యువత ఏలాంటి మత్తు పదార్థాలకు తావు ఇవ్వకుండా తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా దేశ భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి, చంద్రమౌళి (ఎస్సీ విభాగం అధ్యక్షులు) కాంగ్రెస్ నాయకులు మడికొండ చంగల్ రావు, బొచ్చు సంపత్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బొచ్చు అనిల్, బొచ్చు రాజు,బొచ్చు నాగరాజు, జూపాక కిషన్, కోడేపాక రాకేష్, ఒంటేరు వినయ్, మడికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అన్ని శాఖల జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన 25 దరఖాస్తులను స్వీకరించి పరిష్కరానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని, ప్రతి శాఖలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, సమస్యల పరిష్కారానికి సమయానుకూలంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారం తర్వాత దరఖాస్తుదారునికి సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో



జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులు పరిష్కరించిన వెంటనే ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# చిన్నారి జన్మదిన వేడుకకు హాజరైన భారస నాయకులు పోరిక గోవింద్ నాయక్

వెంకటాపూర్, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన భారాస పార్టీ సీనియర్ నాయకులు మందల కృష్ణ రెడ్డి కుమారుడు రుద్రాన్ష్ రెడ్డి మొదటి పుట్టిన రోజు కార్య క్రమం జరగగా ఈ కార్యక్రమాన్నికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, భారాస పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి రమేష్, మాజీ మండల అధ్యక్షులు అర్జీ నాయక్, కామ సదానందం, నేత రాజశేఖర్ తదితర నాయకులతో హాజరై జన్మదిన శుభా కాంక్షలు తెలియజేసి రుద్రాన్ష్ రెడ్డి నీ ఆశీర్వదించారు. అనంతరం భారాస జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణా రావు రుద్రాన్ష్ రెడ్డికి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన కానుక అందజేసినారు.




# ప్రజావాణిలోని ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు

**– అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి**

ములుగు జిల్లా, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్ లతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ – 13, పెన్షన్లు – 1, ఇందిరమ్మ ఇండ్లు – 5, ఉద్యోగ ఉపాధి కొరకు – 2 ఇతర శాఖలకు సంబంధించినవి – 14



మొత్తం 35 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేనీ, డిఎం డిసీఎస్ఓ రాం పతి, ఏటిడిఓ దేశిరాం, డి డబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులపై మరింత భారాన్ని మోపుతున్న రేవంత్ రెడ్డి

**పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి**

**కాముని శ్రీనివాస్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు**

చిన్నకోడూర్, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులను మరియు బీఆర్ఎస్ ఎంఎల్ఏ లను అసెంబ్లీలోకి రానివ్వకుండ అడ్డుకోవడం అప్రజాస్వామికమని కండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, పిఏసిఏసి చేర్మెన్ ములకల కనకరాజు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం నాడు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు నాయకులు మాట్లాడుతు దిన దినము నిర్బంధాలు పెరిగిపోతున్నాయి తప్పితే ప్రజా సమస్యలు పరిష్కరించడానికి రేవంత్ రెడ్డి ముగ్గు చూపడం లేదని వారు అన్నారు పల్లెలే పట్టుకొమ్మలుగా పల్లెలు బాగుంటే దేశం బాగుంటుందని సొంతగా డబ్బులు ఖర్చులు పెడుతూ పల్లెలను అభివృద్ధి చేస్తే ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి మాట ఉస్తు త్వరలోనే మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామని చెప్పి సంవత్సర కాలంగా జాప్యం చేస్తున్నాడని తద్వారా మాజీ సర్పంచుల అప్పులు మిత్తిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని గతంలో అయితే కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇకముందు అలా జరగకుండా ఉండాలంటే పెండింగ్ బిల్లులను తక్షణమే రిలీజ్ చేసి ఆదుకోవాలని అదేవిధంగా నేడు అసెంబ్లీ సమావేశాలు ఉండగా ఆ సమావేశాలకు ప్రజల చేత ఎన్నుకోబడ్డ



ఎమ్మెల్యేలను ముఖ్యంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ లోపలికి రాకుండా అడ్డుకొని గేట్లు పెట్టుకోవడం అప్రజా స్వామికమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంత పోకడ అని వారు దుయ్యబట్టారు తెలంగాణ రైతుల చేత ప్రజల చేత రేవంత్ రెడ్డికి నిరసన వ్యక్తమౌతున్న రేవంత్ రెడ్డికి చీమకుట్టినట్టుగా కూడ లేదని వారు అన్నారు ఇకనైనా ప్రజాపాలన పైన దృష్టి పెడితే బాగుంటుందని లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, ములకల కనకరాజు, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, ఇట్టమేన శ్రీనివాస్, కొండం రవీందర్ రెడ్డి, పడిగె లింగం, మన్నే ఆనంద్, సుంచు రమేష్, కామ శ్రీనివాస్, సబ్బెన కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పారదర్శకతకై సహ కమీషనర్లను నియమించాలి

హైదరాబాద్, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆఫీస్ ముందు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చినటువంటి సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురి అవుతుంది. ధరఖాస్తుదారులు వివిధ కార్యాలయాలలో సెక్షన్ 6(1) ప్రకారం ధరఖాస్తు చేసుకోగా, సమాచారం అందకపోవడంతో మొదటి అప్పీల్ సెక్షన్ 19(1) ప్రకారం కూడా సమాచారం ఇవ్వట్లేదు. అలాగే రెండవ అప్పిల్ సెక్షన్ 19(3) ప్రకారం ధరఖాస్తూ చేస్తే, స్టేట్ కమిషన్ ఆఫీసు లో కమీషనర్లు లేక కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. ఇలా పెండింగ్ ధరఖాస్తులు ఉండటం వల్లన ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి పెరుకుపోతుంది. సమాచారం కోరుతూ ధరఖాస్తూ పెడితే సమాచారం ఇవ్వకపోగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రాష్ట్ర RTI కమిషన్ ఆఫీస్ ను ఆశ్రయిద్దాం అనుకుంటే కమిషనర్లు లేక దరఖాస్తులు పరిష్కరించే నాధుడు లేక అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.




కావునా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజలకు పారదర్శకత అంధించాలంటే, వెంటనే సమాచార కమిషనర్లను నియమించాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి నుంచి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సభ్యులు లక్ష్మల్, వనపర్తి జిల్లా సభ్యులు రాజు, నల్గొండ జిల్లా సభ్యులు మనోహర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్రైనేజీ నీరును పొలాల్లోకి పంపిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి**

పరకాల, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): పరకాల శివారులోని హన్మకొండ– పరకాల ప్రధాన రహదారి పక్కన ఉన్న లలిత కన్వెన్షన్ లో వాడిన మురికి నీరు పొలాల్లోకి కలుస్తున్నాయి, దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని దీనికి కారకులైన వారి మీద చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి .తిరుపతి, కమిటీ సభ్యులు శివరాత్రి కరుణాకర్ హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు పరకాల పట్టణ ప్రజలు తాగునీరు వాడే నీరు, ఫంక్షన్ హాల్ లో వాడిన మురుగు నీరు, పొలాల్లో వాగులో, కలవడం వల్ల, ప్రజలు, పంటలు పశువులు అనారోగ్యాలకు గురవుతున్నారు, ప్రధాన రహదారిపై ఇంత వ్యవహారం నడుస్తున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని, అధికారుల అండతోనే ఈ వ్యవహారం చేస్తున్నారని తెలిపారు. గంతలో జిల్లా వైద్య అధికారిగా ఉన్న వారి సొంత ఫంక్షన్ హాల్ లోనే, ప్రజలకు హానికరం చేసే విధంగా చేయడమేంటని ఈ విధంగా జరిగితే ప్రజల



ప్రాణాలకు గురించి ఆలోచించే వారు ఎవరని .తక్షణమే అధికారులు స్పందించి లలిత ఫంక్షన్ హాల్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లోని పరిశీలన





వెంకటాపురం, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): వెంకటాపురం (రామప్ప) మండలంలోని జవహర్ నగర్ ఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్, నేషనల్ క్వాలిటీ అసురన్స్ స్కీం కింద సెలెక్ట్ అయిన భాగంలో, సోమవారం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, అసంక్రమిక వ్యాధుల నియంత్రణ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. పవన్ కుమార్, తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. శ్రీకాంత్ స్టేట్ ఎనక్వాస్ కన్సల్టెంట్ విజయలక్ష్మి మరియు ఇంఛార్జి డిపిఓ చిరంజీవి సందర్శించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లోని అన్ని రూములను, పరిసర ప్రాంతాలను పరిశీలించి, జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ పొందటానికి ,14 రకాల డయాగ్నొస్టిక్ టెస్టు కిట్లను, మందుల నిల్వలను ,రిజిస్టర్లను, సెంటర్ చుట్టూ కాంపౌండ్ వాలును, ఎలక్ట్రిసిటీ, వాటర్ సప్లై మొదలగు మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ మేనేజర్ శరత్ , మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సంఘమిత్ర, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ ను సందర్శించిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు

వనపర్తి జిల్లా, డిసెంబర్ 9 (తీన్మార్ న్యూస్): చిట్యాల బీసీ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి మాట్లాడుతున్నా బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాన్నివ్వకుండా నాణ్య మైన భోజనం అందించాలని మెనూ ప్రకారం పెట్టాలని ప్రిన్సిపాల్ ని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు సరిపడా బాత్రూమ్ లు లేకపోవడం గుర్తించామని మరియు హాస్టల్ వెనక్కి భాగంలో చాలా పెద్ద గ్రౌండ్ ఉన్న పిచ్చి మొక్కలతో నిండిపోయింది అని, కనుక వెంటనే అధికారుల దృష్టికి తీసుకుపోయి వెనక్కి భాగంలో ఉన్న గ్రౌండ్ ని నీటిగా చేపిస్తామని అలాగే బాత్రూమ్ సమస్యను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థులకు చెప్పిన బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, గిరిజన యువ నాయకులు అరవింద్ నాయక్ అరుణ్ నాయక్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలి



వరంగల్ జిల్లా, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డిలు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 104 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యల పై 53 దరఖాస్తులు రాగా, మిగతా శాఖల వారీగా డి ఆర్ డి ఓ 2, జి డబ్ల్యూ ఎం సి 1, సివిల్ సప్లై 7, పోలీస్ డిపార్ట్మెంట్1, డిఎం అండ్ హెచ్ వో 3, డి డబ్ల్యూ 1, రీజినల్ కోఆర్డినేటర్ టి ఎస్ డబ్ల్యూ ఆర్ఎస్2, జిల్లా వ్యవసాయ శాఖ7, జిల్లా పంచాయతీరాజ్ ,3 జిల్లా విద్యాశాఖ అధికారి 4, జిల్లా ఉపాధి కల్పన శాఖ 3, జిల్లా పశుసంవర్ధక శాఖ 1, ఇరిగేషన్ 3, జడ్పీ సీఈవో 5, ఎల్డీఎం 2, డి టి డబ్ల్యూ ఓ1 ఆర్ టి ఏ 3 శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబదిత శాఖల అధికారులకు ఎండార్స్ చేయడమైనది. ప్రజావాణి కార్య్రక్రమానికి జిల్లా అధికారులు నిబద్దతగా హాజరు అవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారధ ఆదేశాలు కలవని విధిగా ప్రజావాణికి జిల్లా అధికారులు హాజరు అవ్వాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా వ్యసాయ అధికారి అనురాధా, డిసివో నీరజ, వరంగల్ తహసిల్దాఆర్ ఇక్బాల్ కలెక్టరేట్ సుపెరింటెంట్ విశ్వప్రసాద్ విధ్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**



జనగామ జిల్లా, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై క్రైస్తవ పాస్టర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల కోసం తగిన ఏర్పాట్లను ప్రణాళికా బద్ధంగా రూపొందించుకోవాలన్నారు. ఈ క్రమంలో ప్రతి నియోజ కవర్గానికి మండల స్థాయి ప్రత్యేక అధికారులను నియమించామ న్నారు. క్రిస్మస్ పండుగను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, పండుగను ప్రశాంత వాతావ రణంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శ కాలను పకడ్బందీగా అనుసరించాలని సూచించారు. ఈ సమా వేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, అన్ని మండలాల తహసీల్దార్ లు, క్రైస్తవ పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి**



హనుమకొండ జిల్లా, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 88 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డీవో మేన శ్రీను, హన్మకొండ, పరకాల ఆర్డీఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కరించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**

.చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో 2011-12 నిధులు క్రింద రావికంపాడు గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు అదనపు గదులు నిర్మాణం పూర్తి అయిన నేటి వరకు బిల్లులు జమకాలేదని కాంట్రాక్టర్ భూపతి శ్రీనివాసరావు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పిఓ ఐటీడీఏకు ఎండార్స్ చేయడం జరిగింది. సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలో నివాసం ఉంటున్న బానోతు విజయ కుమారి w/o బిక్కులాల్ వేపల గడ్డ గ్రామంలోని సర్వే నెంబర్ 446 లో 16 గుంటలు మరియు 447 లో 22 గుంటల భూమి వారసత్వంగా తమకు వచ్చిందని, అట్టి భూమికి పట్టా మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ సెక్షన్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచలో నివాసం ఉంటున్న లీలావతి భర్త వెంకటేశ్వర్లు గేదెల పెంపకం చేసుకుంటూ జీవనోపాధి కోసం పాల వ్యాపారం చేసుకుంటున్నామని, గేదెల పెంపకం కోసం కాళీ ఫ్లాట్లో అద్దె చెల్లించి, ఫెన్సింగ్ మరియు షెడ్డు నిర్మించి శుభ్రత పాటిస్తూ పెంపకం చేపడుతున్నామని కానీ ఎదురుగా నివాసముంటున్న వారు ఉద్దేశపూర్వకంగా తమపై పాల్వంచ మున్సిపాలిటీలో ఫిర్యాదు చేశారని దానికి పాల్వంచ మున్సిపల్ అధికారులు వచ్చి షెడ్ తొలగించవల సిందిగా ఆదేశాలు చేసినందుకు మా జీవనోపాధి కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేయడం జరిగింది. పాల్వంచ మండలం, కొత్త సూరారం గ్రామంలో నివాసం ఉంటున్న భూక్య కళ్యాణ్ తండ్రి నాను సూరారం, పాండురంగపురం రెవెన్యూ గ్రామ పంచాయతీ పరిధిలో మీసేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వలన, ఈ రెవెన్యూ గ్రామపంచాయతీలు పాల్వంచ మండల కేంద్రానికి దూరంగా ఉండటం వలన ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, నూతన మీ సేవ కేంద్రం మంజూరు చేసినచో ఈ రెవెన్యూ గ్రామపంచాయతీల ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని చేసిన దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈడీఎం కు ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం మామిడి గుండాల గ్రామంలో నివాసం ఉంటున్న ముక్తి కొమరయ్య తండ్రి లక్ష్మీ నర్సు నెల వయసు గల తన కుమారుడికి ఆరోగ్యం బాగోలేక అర్ధరాత్రి రోళ్లగడ్డ గ్రామం నుండి ఈ ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ నైట్ డ్యూటీ డాక్టర్స్ అందుబాటులో లేక విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కనీసం చూడకుండానే బయటకు పంపించారు. మాకు వాహనం లేదు బస్సులు నడిచే వరకు ఇక్కడే ఉంటాము అన్నా కానీ వినిపించు కోకుండా బయటకు పంపించారని, కావున నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వైద్య శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతిరాలి కుటుంబసభ్యులకు చల్లా పరామర్శ



పరకాల, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూస్): పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో ఇటీవలే మృతిచెందిన దొమ్మటి సువర్ణ కుటుంబ సభ్యులను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సువర్ణ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించి ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

**- గజ్వేల్, అశ్వారావుపేటలో ఘటనలు**

**- బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యేలు**



గజ్వేల్‌రూరల్/ అశ్వారావుపేట: సిద్దిపేట జిల్లా గజ్వేల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతిచెందారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గజ్వేల్ రూరల్ మండలంలోని రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లలో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న వర్కల్ పరంధాములు(46), పూసల వెంకటేష్(38) ఇద్దరూ కలిసి రాయపోల్ నుంచి హైదరాబాద్ ఈసీఐఎల్‌లో రన్నింగ్ మారథాన్‌కు ఆదివారం తెల్లవారుజామున బైక్‌పై బయలుదేరారు. అయితే గజ్వేల్ పట్టణ సమీపంలోని జాలిగామ బైపాస్ రోడ్డుకు వచ్చే సమయానికి గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి బలంగా ఢ కొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్డం కోసం మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఈ ప్రమాదం గురించి గజ్వేల్ సీఐ సైదా జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దాంతో ఎస్పీ డాక్టర్ అనురాధ, అడిషనల్ డీసీపీ యస్.మల్లారెడ్డి, సిద్దిపేట ఏసీపీ మధు గజ్వేల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ సైదా, దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మార్చురీలో ఉన్న మృతదేహాలపై పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి.. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డిపార్ట్‌మెంట్ తరఫున రావాల్సిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామన్నారు. తక్షణ ఖర్చుల కోసం ప్రభుత్వం తరపున ఇరు కుటుంబాలకు కలిసి రూ.60 వేలు అందజేశారు. అదే విధంగా, మృతుల స్నేహితులు, అధికారులు, సన్నిహితులు పలువురు వారి మృతదేహాలను సందర్శించి పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. పలు సామాజిక సేవ కార్యక్రమాల్లో వీరిద్దరూ ముందుండేవారని వారు కొనియాడారు. కాగా, ఘటన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు.. వారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు.

# తమిళనాడు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏఐకేఎస్ బృందం పర్యటన

**- జాతీయ విపత్తుగా ప్రకటించాలి**

**- కేంద్రం తగిన నిధులు ఇవ్వాలని నాయకుల డిమాండ్**



హైదరాబాద్: ఫెంగల్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను ఆదివారం ఏఐకేఎస్ బృందం పరిశీలించింది. ఆదివారం తమిళనాడులోని విలుపురం, కడలూరు జిల్లాల గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను, బాధిత రైతులను కలిసి వారి ఇబ్బందులను, కష్టాలను తెలుసుకున్నారు. ప్రతినిధి బృందంలో ఏఐకేఎస్ ఆర్థిక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పి. కృష్ణప్రసాద్, సహాయ కార్యదర్శి టి.సాగర్, ఉపాధ్యక్షులు రవీంద్రన్, కేపీపెరుమాళ్, తమిళనాడు కిసాన్‌సభ నాయకులు ఆర్‌టి మురుగన్, తాండవరాయన్, రవిచంద్రన్, ఆర్.శరవణన్, వెల్‌మారన్, సీపీఐ(ఎం) నాయకులు ఎన్. సుబ్రమణియన్, మాజీ ఎమ్మెల్యే ఆర్.రాంమూర్తి, సీకేసీ సభ్యులు ఉన్నారు. రైతులు, గ్రామీణ కార్మికులను పరామర్శించి, వారికి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫెంగల్ తుఫాన్ లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణనష్టంతోపాటు దాదాపు మూడు లక్షల ఎకరాల్లో వరి, లక్ష ఎకరాల్లో మినుము, లక్ష ఎకరాల్లో ఉద్యాన పంటలు, ఇతర పంటలు దెబ్బతినడంతో రైతులు వేలకోట్లమేర నష్టం జరిగిందన్నారు. దాదాపు ఐదు వేల ఇండ్లు ధ్వంసమయ్యాయని తెలిపారు. దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలనీ, పునరావాసం కోసం తగిన నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.ఒక్క విలుపురం జిల్లాలోనే దాదాపు 15000 ఎకరాల్లో పంట నాశమైందన్నారు.. తమిళనాడు కమిటీకి ఏఐకేఎస్ రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించింది. తమిళనాడు రైతుల కోసం విరివిరిగా విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. విరాళాల ఇవ్వాల్సిన అడ్రస్%%తమిళనాడు వివసైగళ్ సంఘం, అకౌంట్ నెంబర్ 414267900, ఐఎఫ్ఎస్ కోడ్ ఐడీఐబీ000టీ092 ఇండియన్ బ్యాంక్, వెస్ట్ తంబరామ్ బ్రాండ్.

# రుణమాఫీలో కేంద్రం బాధ్యతలను విస్మరించడం తగదు

**- రైతు బిడ్డగా తెలంగాణ తల్లి విగ్రహం**

**- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం**

**: కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



జగిత్యాల: రైతులకు రుణమాఫీ చేసే విషయంలో ఒక రాష్ట్రానికే బాధ్యత ఉంటుందా.. కేంద్రానికి బాధ్యత లేదా అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూపీఏ హయాంలో కేంద్రమే బాధ్యత తీసుకుని రుణమాఫీ చేసిందని గుర్తుచేశారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిర భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం రాచరిక వ్యవస్థకు అద్దం పట్టేలా రూపొందించిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బిడ్డను పోలి ఉండేలా విగ్రహాన్ని రూపొందించినట్టు చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో బీఆర్ఎస్ విమర్శలు తగవన్నారు. తెలంగాణ తల్లి అనేది సామాన్యుల తల్లి, అన్ని వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, రూ.500లకే సిలిండర్ పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. రైతులు పండించిన సన్న రకం వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వడం లేదన్నారు. మహిళా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అమలు చేస్తున్నామన్నారు. దేశంలో మీరెక్కడైనా అమలు చేస్తున్నారా అని బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాను ప్రశ్నించారు.

# బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అధోగతి

**- కాంగ్రెస్ పాలనలో సమానంగా సంక్షేమం,అభివృద్ధి : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



మరిపెడ: గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, వారు చేసిన రూ.7వేల కోట్ల పైచిలుకు అప్పులకు వడ్డీలు కడుతూ సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెడ్ల లెక్క సమానంగా నడుపుతూ ముందుకు తీసుకెళ్తున్నామని రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలో అమృత్ పథకం కింద రూ.25.58కోట్ల అంచనాతో అభివృద్ధి కార్యక్రమాలు, కురవి మండలం కందికొండలో సుమారు రూ.125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పండిన మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తున్నదని అన్నారు. సన్న రకాలకు రూ.500 బోనస్‌తో పాటు రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్టు చెప్పారు. పేదవారి కలలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి రూ.5లక్షల రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అన్ని తరగతుల ప్రజలు కుల, మత భేదం లేకుండా ఒకే దగ్గర చదువుకునేలా కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారికత, ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత బస్సు సర్వీసు, పేద విద్యార్థులకు భారం కాకుండా మెస్ చార్జీలు పెంచడం, క్షేత్రస్థాయిలో గ్రామీణ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, జిల్లా అధికారులు కిరణ్‌కుమార్, మరియన్న, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, హౌసింగ్, మెప్మా జయ శ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ బిడ్డల ఆత్మస్థైర్యాన్ని, పోరాటస్ఫూర్తిని దెబ్బతీసే కుట్ర

**- 3సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రినయ్యా**
**- నా ఎదుగుదల, ప్రజాదరణను చూసి ఓర్చుకోలేకనే ఆరోపణలు**
**- బండి సంజరు తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి : మహబూబాబాద్ మీడియా సమావేశంలో మంత్రి సీతక్క**
**- క్యాబినెట్‌లో అర్బన్ నక్సలైట్లు అంటూ బండి సంజరు చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందన**



మహబూబాబాద్: క్యాబినెట్‌లో మాజీ మావోయిస్టులున్నారని కేంద్ర మంత్రి బండి సంజరు చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు. మహబూబాబాద్‌లో స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అట్టడుగు స్థాయి నుంచి ఎదిగొచ్చిన ఆదివాసీ బిడ్డనని, తనలాంటి వారి ఆత్మస్థైర్యాన్ని, పోరాటస్ఫూర్తిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే బండి సంజరు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని భావోద్వేగానికి లోనయ్యారు. క్యాబినెట్‌లో అందరూ అర్బన్ నక్సలైట్లేనని మాట్లాడటం దారుణమన్నారు. మంత్రివర్గంలో నక్సలైట్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చింది తానొక్కదాన్నే అని, అంత మాత్రాన మొత్తం క్యాబినెట్‌కు నక్సలైట్ ముద్ర ఆపాదించడం దుర్మార్గమన్నారు. 2004లో మొదటి సారి తాను ఎమ్మెల్యేగా పోటీచేసినప్పుడు బీజేపీ తనకు మద్దతిచ్చి ప్రచారం చేసిందని గుర్తుచేశారు. అప్పుడు తన బ్యాక్ గ్రౌండ్ బీజేపీ నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. జనజీవన స్రవంతిలో కలిసాక తాను నల్లకోటు వేసుకుని లాయర్‌గా ప్రజల పక్షాన ఎన్నో కేసులు వాదించానని తెలిపారు. తాను దొడ్డి దారిలో రాజకీయాల్లోకి రాలేదని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని స్పష్టంచేశారు. ప్రధాని, హౌం మంత్రి నక్సలైట్లను జనజీవన స్రవంతిలో కలవాలని కోరుతారని, బండి సంజరు మాత్రం జనజీవన స్రవంతిలో కలిసిన వారిని అవమాన పరిచేలా మాట్లాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ ఏ భావజాలమో బండి సంజరుకు తెలియదా అని ప్రశ్నించారు. పేదల ఐఏఎస్‌గా గుర్తింపు పొందిన ఆకునూరు మురళిని అర్బన్ నక్సలైట్ అనడం ఏం సంస్కారమన్నారు. కరీంనగర్‌లో దొరల దౌర్జన్యాలను, దాష్టికాలను ఓడించింది ఏ భావజాలమో మీ తల్లిదండ్రులని అడగండని బండి సంజరుకు సూచించారు. ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగాన్ని నమ్ముకుని రాజ్యాంగానికి లోబడి పని చేస్తున్నామని తెలిపారు. బలమైన కుటుంబ నేపద్యం, కుల నేపథ్యం లేకుండా అడవి జీవితాలు అనుభవించి నేడు పంచాయతీ రాజ్ వంటి పెద్ద శాఖకు మంత్రిగా సేవలందిస్తున్నానని సగర్వంగా చెప్పారు. తన ఎదుగుదల, ప్రజాదరణను చూసి ఓర్చుకోలేక లేని పోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తన ప్రసంగాలను మార్ఫింగ్ చేసి తన ఇమేజ్‌ను డామేజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏండ్ల తన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేదని, దొడ్డి దారిన పదవులు దక్కించుకోలేదని, ప్రజల మధ్య ఉండి కష్టపడి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిస్తేనే మంత్రి పదవి వచ్చిందని తెలిపారు. బండి సంజరు ఎన్నోసార్లు తనని వీరవనిత అన్న సందర్భాలు ఉన్నాయని, రాజకీయ దురుద్దేశంతో మమ్మల్ని తొక్కి పడేయాలని చూస్తే సహించేది లేదని చెప్పారు. మతాలు, కులాల పేరుతో విద్వేశ రాజకీయాలు చేయొద్దని, బండి సంజరు తన వ్యాఖ్యలను తక్షణం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్యలు, ఎన్‌కౌంటర్లు లేకుండా రాష్ట్రంలో శాంతియుత వాతావరణం ఉండాలని, అందరూ స్వేచ్ఛ, సమానత్వంతో బతకాలంటూ.. ములుగు ఎన్‌కౌంటర్‌పై మీడియా ప్రశ్నలపై మంత్రి పైవిధంగా స్పందించారు.

# ఘనంగా అంజనాద్రి వార్షికోత్సవ సంబురాలు



నిజాంసాగర్ : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కొలువుదీరిన అంజనాద్రి ఆలయ ఏడవ వార్షికోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. పరమహంస పరివ్రాజకాచర్య శ్రీశ్రీశ్రీ మాధవ నంద సరస్వతి స్వామి వారి పర్యవేక్షణలో ఆదివారం ఉదయం 108 నది జలాలతో అభిషేకం మూలమంత్ర హవనం, లక్ష తమలపాకులతో శ్రీ ఆంజనేయ స్వామి వారికి అర్చన, శివునికి లక్ష పత్రి పుష్ప దళాలతో అర్చన, పూర్ణాహుతి, మంగళహారతి నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలోని ప్రజలంతా బోనాలు సమర్పించారని, కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ధఫెదర్ రాజు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కిషోర్ కుమార్ ప్రముఖులందరికీ అంజనాద్రి ఫోటో ఫ్రేమ్ నీ అందజేశాడు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య కోణానికి విరుద్ధంగా పాలన

**- ప్రభుత్వాలు మారినా అపరిష్కృతంగానే ప్రజా సమస్యలు**

ఖమ్మం: ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యలు అపరిష్కృతంగానే ఉంటున్నాయని, ప్రజాస్వామ్య కోణానికి విరుద్ధంగా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శ్రీలంక తరహాలో మనదేశంలోనూ కమ్యూనిస్టుల పాలన తథ్యమనే విశ్వాసంతో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలోని సెయింట్ మేరీస్ పాఠశాల ఆవరణలో సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ మహాసభలో తమ్మినేని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ పదేళ్లు ప్రజాస్వామ్య కోణానికి విరుద్ధంగా పాలించారన్నారు. ప్రజల బతుకులు బాగుపడాలంటే ఏ పార్టీ చెప్పినా సమస్యలు ఒకే విధంగా ఉంటాయన్నారు. విద్య, వైద్యం, భూమి, ఉద్యోగం, ఉపాధి, సరైన వేతనం, సామాజిక న్యాయం ఉన్నప్పుడు ప్రతి కుటుంబం హాయిగా%®™% సోషలిజం తరహాలో జీవిస్తాయని వివరించారు. ఏ పార్టీ చెప్పినా ఈ ఏడు అంశాల గురించే చెబుతుంటాయని, కమ్యూనిస్టులు వీటన్నింటినీ ప్రభుత్వమే సమకూర్చా లంటున్నాయని, కానీ బూర్జువా పార్టీలు వీటిని ప్రయివేట్ చేతిలో పెడతాయని తెలిపారు. కమ్యూనిస్టు రాజ్యంలోనే విద్య, వైద్యం ఉచితంగా లభిస్తాయని చెప్పారు. పరిశ్రమలు రావాలన్నా.. ఉద్యోగ కల్పన జరగాలన్నా.. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలన్నా.. ఎర్రజెండా లోనే సాధ్యమని వివరిం చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్పా%®™% మిగిలిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటీ సంపూర్ణంగా అమలు చేయల ్దన్నారు. రైతుబంధు కింద ఏడాదికి ఎకరానికి రూ. 15 వేలు వస్తాయని ఓటు వేస్తే ఉన్న రూ. 10 వేలు పోయాయని అన్నారు. ఏడాది కాలంగా రైతు భరోసా పంట పెట్టుబడి పథకాన్ని అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికులకు రూ. 12వేలు, మహిళలకు నెలకు రూ. 2,500, నిరుద్యోగులకు భృతి ఇవేవీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా గత కేసీఆర్ ప్రభుత్వం 5 లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తే.. రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చాక మిగిలిన మూడు లక్షల ఎకరాలకు పట్టాలిస్తామన్న హామీ, హామీగానే మిగిలిందన్నారు. పట్టాలు ఇవ్వకపోగా భూములు లాక్కోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మసిటీ పేరుతో లగచర్లలో 3000 ఎకరాల గిరిజనుల భూములను బలవం తంగా లాక్కు నేందుకు యత్నిం చారని గుర్తు చేశారు. సీపీఐ (ఎం) బృందం లగచర్ల పర్యటనకు తొలుత అనుమతి నిరాకరించిన సీఎం.. రాష్ట్రవ్యాప్తంగా ఎర్రజెండాలు ఉద్యమిస్తా యని హెచ్చరించడంతో అనుమతిం చారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం అక్కడున్న భూములకు మార్కెట్ వ్యాల్యూ ప్రకారం నాలుగు రెట్లు అదనంగా చెల్లిం చాలని తాము సీఎంను డిమాండ్ చేసినట్టు చెప్పారు. అంతేకాదు, ఫార్మాసిటీ ఏర్పాటును విరమించుకోవడం కమ్యూనిస్టుల విజయంగా తెలిపారు.

ఓట్లూ సీట్లూ లేకున్నా ఎర్రజెండా గుండె బలంతోనే ఇదీ సాధ్యమైందన్నారు. పక్కనున్న శ్రీలంకలో మూడు శాతం ఓట్లున్న కమ్యూనిస్టులు అప్పటి ప్రధాని రాజపక్సే నిరంకుశ విధానాలపై




తిరుగుబాటు చేయడంలో విజయం సాధించారని, ఫలితంగా ఆ దేశ ప్రజలు కమ్యూనిస్టు నాయకులు దిసనాయకే 49శాతం ఓట్లతో పట్టం కట్టారని తెలిపారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ మూడింట రెండొంతుల సీట్లను కమ్యూనిస్టులు సాధించటం గమనార్హం అని అన్నారు. మన దేశంలోనూ ప్రభుత్వాలు అదే తరహా పాలను కొనసాగిస్తున్నాయని, ఇదే నిరంకుశ పాలన కొనసాగితే దేశంలోనూ కమ్యూనిస్టుల పాలన వస్తుందనే విశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. సాయిబాబు, పోతినేని సుదర్శన్ కూడా ప్రసంగించారు. ఈ మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటే శ్వరరావు, భూక్యా వీరభద్రం, బండి రమేష్, బొంతు రాంబాబు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లు నెరవేర్చాలి



**- తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం**

హైదరాబాద్: వైద్యారోగ్యశాఖలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లతో పాటు ఈఎస్ఐ డాక్టర్ల డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం కోరింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని కోఠిలో ఆ సంఘం మొదటి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు డాక్టర్ నరహరి, సెక్రెటరీ జనరల్ డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, కోశాధికారి డాక్టర్ రవూఫ్‌తో పాటు వివిధ జిల్లాల నుంచి వంది మంది నాయకులు హాజరయ్యారు. రిమోట్ గ్రామీణ ప్రాంతాల్లోని మెడికల్ కాలేజీల అలవెన్స్, 142 జీవో సవరణ, టీవీవీపీ ని డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ సర్వీసెస్‌గా మార్పు, ఈఎస్ఐ డైరెక్టర్‌గా డాక్టర్‌ను నియమించడం తదితర డిమాండ్లపై సమావేశంలో చర్చించి తీర్మానించారు. ఈ డిమాండ్లతో వచ్చే వారం వైద్యారోగ్యశాఖ కార్యదర్శిని కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్టు నాయకులు తెలిపారు.

# పోరాటాలకు సిద్ధమవ్వాలి

**- హక్కుల సాధన, రక్షణకు ఉద్యమాలే శరణ్యం**
**- ఉద్యమాల ఖిల్లా.. జగిత్యాల జిల్లా..**
**- బీజేపీ మతోన్మాదంపై కార్మికరంగాల్లో అవగాహన అవసరం**
**- మతవైషమ్యాలే బీజేపీ ఎజెండా**
**- జగిత్యాల జిల్లా మూడో మహాసభలు ప్రారంభం**



కరీంనగర్: 'పోరాటాలకు ప్రజలు సిద్ధమవ్వాలి. అటు కేంద్రంలో బీజేపీ ప్రజల మధ్య మతవైషమ్యాలు చెలరేపుతూ ఓట్ల రాజకీయం చేస్తూ అధికార పీటంపై కూర్చుంటోంది. క్రమంగా ప్రజల హక్కులను హరిస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ వస్తోంది. గుజరాత్ అల్లర్లు మొదలుకుని ఇటీవలి మణిపూర్ హింసాకాండ వరకూ ఆ పార్టీ చేస్తున్న ఆరాచకాలు అంతాఇంతా కాదు. ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చకపోగా.. రాజ్యాంగాన్ని మార్చి మనుస్మృతిని అమలు చేయాలనే కుట్ర చేస్తోంది. ఇది కచ్చితంగా ప్రజల హక్కులను హరించడమే.. మరోవైపు రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు సైతం ఇచ్చిన ఏ ఒక్క హామీని సరిగా అమలు చేయడం లేదు. పాలకులుగా ప్రజల ఆస్తులు కాపాడాల్సింది పోయి.. కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాల్సిందే. అందుకు ఎర్ర జెండా ఎల్లప్పుడూ వెంట ఉంటుంది. ఉద్యమాల ఖిల్లా అయిన జగిత్యాల జిల్లాలో కమ్యూనిస్టు పోరాట చరిత్ర మరువలేం. ఆ స్ఫూర్తితోనే ఉద్యమాలకు సిద్ధం కావాలి' అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జగిత్యాల జిల్లా మూడో మహాసభలను కోరుట్ల పట్టణంలో ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బస్టాండ్ నుంచి సినారె భవన్ (సభాప్రాంగణం) వరకు పెద్దఎత్తున ప్రజాప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రాంగణ వేదికపై కమ్యూనిస్టు యోధులు పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు పూలు వేసి నివాళ్లు అర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం పార్టీ నాయకులు ఇందూరి సులోచన, ఎంఏ చౌదరి అధ్యక్షతన నిర్వ హించిన బహిరంగ సభలో నాగయ్య ప్రసంగిం చారు. గుజరాత్ అల్లర్లు మొదలుకుని మణిపూర్ హింసాకాండ వరకూ చోటుచేసుకున్న ప్రతి మత ఘర్షణల్లో ఆర్ఎస్ఎస్, బీజేపీ పాత్ర ఉందని వివరించారు. పైగా మణిపూర్‌లో గిరిజనుల మధ్య హింసా కాండను చెలరేపి అక్కడి కొండిపాంతాలను ఖాళీ చేయిస్తోంద న్నారు. అందు కు అక్కడి భూగర్భం లోని ఖనిజాలు అదానీ లాంటి కార్పొరేట్లకు అప్పగించే కుట్ర చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రాజ్యాంగ యంత్రాన్ని తన చెప్పు చేతల్లో పెట్టుకొని రాచరిక పాలన సాగిస్తోం దన్నారు. మతం, ఆహారపు అల వాట్లు వ్యక్తిగ తమైనా.. అందులోనూ ఆంక్షలు చెలరేపుతూ ప్రజల మధ్య చిచ్చుపెడు తోందన్నారు. రాజస్థాన్‌లో అజ్మీరా దర్గా ఒకప్పటి హిందూ ఆలయ మని, దేశంలో మసీదులు, చర్చీలు కూలదూసే పనిగట్టుకుందని తెలిపారు. మరోవైపు ఆదిలాబాద్ లాంటిప్రాంతంలో ఓ మైనార్టీ వ్యక్తి గిరిజన మహిళపై లైంగికదాడి చేస్తే.. యావత్తు మైనార్టీ ఇండ్లన్నీ ధ్వంసం చేసేలా ఉసిగొల్పిం దన్నారు. సనాతన ధర్మం గొప్పదంటూ ప్రచారం చేస్తున్న ఆ పార్టీ.. ఆధర్మంలో దళితులకు, మహి ళలకు ఏ స్థానం ఉందో చెప్పగలరా అని ప్రశ్నించారు. అదానీకి దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా లంచాలు ఇస్తూ సంపద దోచుకుం టున్న తీరు ఇటీవల బట్టబయలైందని, అమెరికాలో ఏకంగా ఆయనపై కేసు కూడా నమోదైం దని తెలిపారు. అయినా ఆయనపై చర్యలు తీసుకోకుండా రక్షించే పనిలో కేంద్రంలోని బీజేపీ ఉందని విమర్శించారు. బీజేపీ తీరు ఇలానే కొనసాగితే శ్రీలంక ఉదంతమే పునరావృత మవుతుందని చెప్పారు. ఆ దేశంలో ప్రజలంతా ఆకలికేకలతో రోడ్డెక్కితే అప్పటివరకూ ఉనికిలో లేని ఎర్రజెండానే అండగా నిలబడిందని, ఏకంగా ఇప్పుడు కమ్యూనిస్టు నేతనే దేశాధ్యకుడిగా ఎన్నికయ్యాడని తెలిపారు.

# పేదలను అంటిపెట్టుకుని ఉంటే మంచి ఫలితాలు

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య**
**- ముగిసిన మేడ్చల్ జిల్లా మూడో మహాసభలు**
**- నూతన జిల్లా కమిటీ ఎన్నిక**

సిటీ: ఎర్ర జెండా.. పేదలను అంటిపెట్టుకుని ఉంటే మంచి ఫలితాలు వస్తాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రగతి నగర్‌లో జరుగుతున్న పార్టీ మూడో మహాసభలు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. శ్రీలంకలో భయానక పరిస్థితులు ఉన్న చోట కమ్యూనిస్టు నాయకుడు అధ్యక్షుడయ్యాడని తెలిపారు. ప్రజల కోసం ఐక్యంగా పని చేస్తే మన దేశంలో కూడా ఎర్రజెండా ఎగరడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. మన దేశంలో జరిగే అరాచకాలు శ్రీలంకలో జరిగిన మారణహౌమం కంటే ఎక్కువేమి కాదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని సూచించారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, డీజీ నర్సింహారావు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలి

**- ప్రభుత్వానికి రెవెన్యూ ఉద్యోగుల వినతి**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు రానున్న ఆర్వోఆర్ చట్టంలో వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలని రెవెన్యూ ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. కొత్త ఆర్వోఆర్ చట్టం రూపకల్పన, తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలో అధికారాల వికేంద్రీకరణ, రెవెన్యూ ఉద్యోగులపై దాడులు, భవిష్యత్ కార్యచరణపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతర ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థను ఎత్తేయడం వల్ల మొత్తం ప్రభుత్వ వ్యవస్థనే నిర్వీర్యం అయ్యిందని పేర్కొన్నారు. ఫలితంగా లగచర్ల, నిర్మల్ వంటి ఘటనలు జరిగే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం సంతోషకరమనీ, ఈ ప్రయత్నంలో రెవెన్యూ ఉద్యోగులుగా అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్షులు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ పాక, సెక్రటరీ జనరల్ ఫూల్ సింగ్ చౌహాన్, మహిళా అధ్యక్షురాలు రాధ, కోశాధికారి శ్రీనివాస్ శంకర్‌రావు తదితరులు పాలొన్నారు.




# కోదాడలో పెండ్లింట దొంగతనం..

**- రెండు తులాల బంగారం.. పది పట్టు చీరలు చోరీ**
**- పరిశీలించిన క్లూస్ టీం**

కోదాడరూరల్: పెళ్లింట దొంగతనం జరిగిన సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో శ్రీనివాసనగర్ లో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కట్ట కొమ్ముగూడెం రోడ్డులో ఉన్న దశరథ అపార్ట్మెంట్స్ లో జనార్దన్ రెడ్డి నివాసంలో ఇటీవల తన కుమార్తె వివాహం ఘనంగా నిర్వహించారు. వ్రతం అనంతరం నిద్ర మలుపులకి హైదరాబాద్ వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి సీసీ కెమెరాల వైర్లు తొలగించి బీరువా తలుపులు తీసి బీరువాలో ఉన్న రెండు తులాల బంగార వస్తువులను, 10 పట్టు చీరలను, సుమారు రూ.5000 నగదును దొంగలించినట్లు తెలిపారు. నగదు కోసం ఇంట్లో ఉన్న చిల్లర గురిగి పగలగొట్టారు. గతంలో కూడా ఇదే అపార్ట్మెంట్లో దొంగతనం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి, క్లూస్ టీం సిబ్బంది తో కలిసి పరిశీలించారు. అపార్ట్మెంట్లో అనేకమంది నివాసం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న అపార్ట్మెంట్ వాసులు కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సుమారు రూ.5 లక్షల విలువగల వస్తువులు, చీరలు పోయినట్లు బాధితులు తెలుపుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.

# పీహెచ్ డీ చేస్తున్న భారత క్రికెటర్

**ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెంకటేశ్ అయ్యర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**చదువు ప్రాముఖ్యత గురించి వివరించిన డాషింగ్ క్రికెటర్**

**క్రికెటర్లకు ఆటతో పాటు చదువు కూడా ఉండాలని వెల్లడి**

**జీవితాంతం క్రికెట్ ఆడుతూ ఉండలేమని వ్యాఖ్యలు**

**చివరి వరకు తోడు ఉండేది విద్య అని స్పష్టీకరణ**




ఐపీఎల్ మ్యాచ్ లు చూసేవారికి వెంకటేశ్ అయ్యర్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. డైనమిక్ గా బ్యాటింగ్ చేయడమే కాదు, పార్ట్ టైమ్ బౌలర్ కూడా. ఇటీవల కోల్ కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ వెంకటేశ్ అయ్యర్ ను వేలానికి రిలీజ్ చేసి, మళ్లీ రూ. 23.75 కోట్లకు కొనుగోలు చేయడంతో అతడి పేరు భారత క్రికెట్ వర్గాల్లో మార్మోగిపోయింది. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో ఈ లెఫ్ట్ హ్యాండ్ డాషింగ్ బ్యాట్స్ మన్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ప్రస్తుతం తాను ఫైనాన్స్ సబ్జెక్టుతో పీహెచ్ డీ చేస్తున్నట్టు వెల్లడించాడు. ఈసారి తనను ఇంటర్వ్యూ చేసే సమయానికి డాక్టర్ వెంకటేశ్ అయ్యర్ ను అవుతానని చమత్కరించాడు. క్రికెట్ ఆటగాళ్లు కేవలం క్రికెట్ నాలెడ్జ్ కే పరిమితం కాకుండా, ఇతర విషయాల్లోనూ పరిజ్ఞానం పెంచుకోవడం అవసరమని వెంకటేశ్ అయ్యర్ అభిప్రాయపడ్డాడు. పీజీ వరకు, కనీసం డిగ్రీ వరకైనా క్రికెటర్లు చదువుకోవాలని అభిప్రాయపడ్డాడు. మధ్యప్రదేశ్ రంజీ టీమ్ లోకి ఎవరైనా కొత్త ప్లేయర్ వస్తే... చదువుకుంటున్నావా? అని తప్పకుండా అడుగుతానని వెల్లడించాడు.

జీవితాంతం క్రికెట్ ఆడుతూ ఉండలేమని, కానీ విద్య మనతో చివరి వరకు ఉంటుందని స్పష్టం చేశాడు. ఆటలోనే కాదు, జీవితంలోనూ మంచి నిర్ణయాలు తీసుకోవడానికి విద్య ఉపయోగపడుతుందని అన్నాడు.

తాను 2018లో ఫైనాన్స్ సబ్జెక్టుతో ఎంబీయే చేశానని, ఆ తర్వాత డెలాయిట్ వంటి ప్రముఖ కంపెనీలో జాబ్ కూడా వచ్చిందని వెంకటేశ్ అయ్యర్ వెల్లడించాడు. అయితే, క్రికెట్ పై దృష్టి సారించడం కష్టమని జాబ్ ఆఫర్ కు నో చెప్పానని తెలిపాడు.

# అండర్-19 ఆసియా కప్ ఛాంపియన్ బంగ్లాదేశ్




దుబాయ్: అండర్-19 ఆసియా కప్ 2024 టైటిల్‌ను బంగ్లాదేశ్ గెలుచుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్లో బంగ్లాదేశ్ 59 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించి టైటిల్‌ను కైవసంచేకుంది. తుదిపోరులో భారత్ టాస్ గెలిచి బంగ్లాదేశ్‌ను ముందుగా బ్యాటింగ్‌కు పంపింది. బంగ్లాదేశ్ 49.1 ఓవర్లలో 198 పరుగులు జోడించింది. బంగ్లాదేశ్ తరఫున మహ్మద్ రిజాన్ (47), మహ్మద్ శిబాబ్(40), మహ్మద్ ఫరీద్ (39), జవాద్ అబ్రార్ 20 మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. ఇక భారత బౌలర్లలో హార్దిక్ రాజ్, చేతన్ శర్మ, యుధాజిత్ గుహా చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

అనంతరం లక్ష్య ఛేదనలో భారత జట్టు 35.2 ఓవర్లలో కేవలం 139 పరుగులకే ఆలౌటైంది. భారత్ తరఫున కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన మహ్మద్ అమన్ 26 పరుగులు చేసాడు. ఓపెనర్లు ఆయుష్(1), వైభవ్ సూర్యవంశీ(9) భారత్‌కు శుభారంభం అందించలేదు. లోయర్ ఆర్డర్‌లో హార్దిక్ రాజ్ (24) రాణించినా లక్ష్యాన్ని చేరుకోలేక పోయారు. ఐదుగురు భారత బ్యాటర్లు సింగిల్ డిజిట్ పరిమితమయ్యారు. దీంతో భారత్ జట్టుకు ఓటమి తప్పలేదు.

# ఆస్ట్రేలియా లెజెండ్‌తో పంత్ దాగుడుమూతలు..

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ షేర్ చేసిన ఓ వీడియో క్రికెట్ అభిమానుల మనసు దోచింది. ఆసిస్ జట్టుతో మూడో టెస్టు ముంగిట భారత్ మ్యాచ్ సన్నాహకాల్లో మునిగిపోయింది.

అయితే, పంత్ మాత్రం ఆస్ట్రేలియా లెజెండ్ వికెట్ కీపర్ గిల్ క్రైస్ట్ ను ఆటపట్టిస్తున్న వీడియోను నెట్టింట షేర్ చేశాడు. ప్రస్తుతం జరుగుతున్న టెస్టు సిరీస్ లో ఈ గిల్ క్రైస్ట్ స్టార్ స్పోర్ట్స్ బ్రోడ్ కాస్ట్ కి ఎక్స్ పర్ట్ పానెల్ సభ్యుడిగా ఉన్నాడు. అతడు మైదానంలో నడుస్తున్న సమయంలో వెనకనుంచి చప్పుడు చేయకుండా వచ్చిన పంత్ చటుక్కున గిల్ ను వెనక నుంచి పట్టుకున్నాడు. తన రెండు చేతులతో అతడి కళ్లు మూసి కాసేపు ఆటపట్టించాడు. ముందుగా కంగారు పడి షాకైన గిల్ ఆ తర్వాత వెనకాల చేతులు వేసి పంత్ ను గుర్తించాడు. ఆ తర్వాత వీరిద్దరి ఆత్మీయ ఆలింగనం చూపరులను ఆకట్టుకుంటోంది. ఇది నిజంగా తనకు సర్ ప్రైజింగ్ గా అనిపించిందని గిల్ తెలిపాడు. కామెంటేటర్లను సైతం పంత్ చర్య




ఆశ్చర్యానికి గురిచేసింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే రెండో టెస్టులో స్కిప్పర్ పాట్ కమిన్స్ ముందు చూపు ఆసిస్ జట్టును ఆధిక్యంలో నిలిపింది. అతడే 14 ఓవర్లలో 5 వికెట్లకు 57 పరుగులు సాధించాడు. ఇది ఆతిథ్య జట్టుకు ముందునుంచే జోష్ నిచ్చింది.

# కేకేఆర్ ప్లేయర్ హర్షిత్ రాణా ఎంపికపై చర్చ.. అన్ని వేళ్లూ కోచ్ గంభీర్‌వైపే!

**అడిలైడ్ టెస్టులో 16 ఓవర్లలోనే 86 పరుగులు ఇచ్చిన యువ బౌలర్**

**అనుభవం లేని ఆటగాడిని ఎంపిక చేయడంపై ప్రశ్నలు**

**కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాడు కాబట్టే మద్దతు ఇచ్చారంటూ గంభీర్‌పై విమర్శలు**




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియా-భారత్ మధ్య జరుగుతున్న 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో యువ ఆటగాళ్లు నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా ఆడుతున్న విషయం తెలిసిందే. అనుభవం లేని ఈ ఆటగాళ్లను ప్రతిష్ఠాత్మక సిరీస్‌కు ఎంపిక చేయడం సెలక్షన్ సమయంలో చర్చనీయాంశమైంది. ఇక ఇద్దరూ తుది జట్టులో కూడా చోటు దక్కించుకొని ఆడుతుండడం ఆశ్చర్యం కలిగించింది. అయితే పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఇద్దరూ రాణించి అందరి ప్రశంసలు అందుకున్నారు. భారత్ కూడా ఘన విజయం సాధించడంతో అందరూ హర్షించారు. అయితే, అడిలైడ్ వేదికగా జరిగిన రెండవ మ్యాచ్‌లో హర్షిత్ రాణా బౌలింగ్‌లో రాణించలేకపోవడం విమర్శలకు దారితీసింది. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 16 ఓవర్లు మాత్రమే వేసిన ఈ యువ పేసర్ ఏకంగా 86 పరుగులు సమర్పించుకోవడం చర్చనీయాంశమైంది. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో అతడికి బౌలింగ్ ఇవ్వలేదు. ఆస్ట్రేలియా విజయ లక్ష్యం కూడా కేవలం 19 పరుగులే కావడంతో బౌలింగ్ ఇవాల్సిన అవసరం కూడా రాలేదు.

అడిలైడ్ టెస్ట్ ఓటమి నేపథ్యంలో అనుభవం లేని హర్షిత్, నితీశ్ కుమార్ రెడ్డిలను బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీకి ఎంపిక చేయడంపై పలువురు ప్రశ్నలు సంధిస్తున్నారు. ముఖ్యంగా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పట్టుబట్టు మరీ ఇద్దరినీ ఎంపిక చేయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆస్ట్రేలియాలో ఆడేందుకు యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని గంభీర్ పట్టుబట్టగా.. సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ కూడా అంగీకరించారు. నిజానికి నితీశ్ కుమార్ రెడ్డి విషయంలో ఎవరూ అంతగా నోరు మెదపడం లేదు. ఎందుకంటే పెర్త్ టెస్టులో టాప్ స్కోరర్లలో ఒకడిగా నిలిచాడు. ఇక అడిలైడ్ టెస్టులోనూ ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. కానీ హర్షత్ రాణా మాత్రం అడిలైడ్‌లో పూర్తి స్థాయిలో ఆకట్టుకోలేకపోయాడు. తొలి టెస్టులో 4 వికెట్లు తీశాడు. పరుగులు కూడా తక్కువగానే ఇచ్చాడు. అడిలైడ్ టెస్టులో పేలవ ప్రదర్శన చేశాడు. పైగా టెస్టుల్లో వన్డేల తరహాలో పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో ఐపీఎల్‌లో తాను కోచ్‌గా వ్యవహరించిన కోల్‌కతా నైట్ రైడర్స్‌కు (కేకేఆర్) చెందిన పేసర్‌కు మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యలు వస్తున్నాయి. నిజానికి హర్షిత్ రాణా ఐపీఎల్‌లో కేకేఆర్ కాదు, ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో గణాంకాలు కూడా బావున్నాయి. దేశవాళీ మ్యాచ్‌లలో అతడి ప్రదర్శన చూసిన అనంతరమే అతడిని ఎంపిక చేసేందుకు గంభీర్ మొగ్గు చూపాడు.

# ఆస్ట్రేలియా చేతిలో భారత్ చిత్తు చిత్తు..




అడిలైడ్: ప్రతిష్ఠాత్మకమైన బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన రెండో టెస్టులో టీమిండియా చిత్తు చిత్తుగా ఓడింది. ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో అతిథ్య ఆస్ట్రేలియా జట్టు 10 వికెట్ల తేడాతో విజయం సాధించి తొలి టెస్టులో ఓటమికి ప్రతికారం తీర్చుకుంది. దీంతో ఇరుజట్లు సిరీస్‌లో 1–1తో సమంగా నిలిచాయి. తొలి టెస్ట్‌లో సమష్టి ప్రదర్శనతో 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన టీమిండియా.. రెండో టెస్టులో మాత్రం సమష్టి వైఫల్యంతో భారీ ఓటమిని మూటగట్టుకుంది. చివరి రోజు 19 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఆసీస్ కేవలం 3.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది.

నాథన్ మెక్‌స్వీనీ(10 నాటౌట్), ఉస్మాన్ ఖవాజా(9 నాటౌట్) అలవోకగా విజయలాంఛనాన్ని పూర్తి చేశారు. అంతకుముందు 128/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 175 పరుగులకే కుప్పకూలింది. పాట్ కమ్మిన్స్ (5/57)తో టీమిండియాను కోలుకోకుండా దెబ్బకొట్టగా స్కాట్ బోలాండ్(3/51), మిచెల్ స్టార్క్(2/60) మిగతా వికెట్లు పడగొట్టారు. భారత బ్యాటర్లలో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(42) మరోసారి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

పంత్ ఔట్.. భారత్‌కు షాక్..

128/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు గట్టి షాక్ తగిలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ రిషభ్ పంత్‌ను మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లోనే క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో పంత్(28) ఓవర్ నైట్ స్కోర్‌కు ఒక్క పరుగు జోడించకుండానే వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన అశ్విన్(7)ను కమిన్స్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఈ క్రమంలో హర్షిత్ రాణా సాయంతో నితీస్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడే ప్రయత్నం చేసినా కమిన్స్ హర్షిత్ రాణాను ఔట్ చేసి నితీశ్‌పై ఒత్తిడి పెంచాడు. కమిన్స్ బౌన్సర్లను బౌండరీలకు తరలించిన నితీష్.. అప్పర్ కట్ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔటయ్యాడు. క్రీజులోకి వచ్చిన సిరాజ్ ఓ బౌండరీ బాది బోలాండ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్‌కు క్యాచ్ ఇచ్చాడు. సిరాజ్ ఔట్ కావడంతో భారత్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆస్ట్రేలియా 157 పరుగుల ఆధిక్యాన్ని రెండో ఇన్నింగ్స్‌లో అధిగమించిన భారత్ 18 పరుగుల లీడ్ మాత్రమే లభించింది. దాంతో ఆసీస్ ముందు 19 పరుగుల లక్ష్యం నమోదైంది. అనంతరం లక్ష ఛేదనకు దిగిన ఆస్ట్రేలియా జట్టు ఒక్క వికెట్ కోల్పోకుండా లక్షాన్ని అందుకుంది.

# సిరాజ్-హెడ్ వ్యవహారంపై ఐసీసీ సీరియస్!

**జరిమానా విధించేందుకు సిద్ధమైన ఐసీసీ**

**ఇద్దరినీ దోషులుగా తేల్చినట్టు సమాచారం**

**విచారణ తర్వాత ప్రకటన వెలువడే ఛాన్స్**




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య అడిలైడ్ వేదికగా రెండవ టెస్ట్ మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఆట రెండవ రోజున భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్, ఆసీస్ బ్యాటర్ మహ్మద్ సిరాజ్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ట్రావిస్ హెడ్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన సిరాజ్ ఆగ్రహంతో 'సెండ్ ఆఫ్' ఇచ్చాడు. బయటకు వెళ్లిపో అన్నట్టు చేతులతో సంజ్ఞలు చేశాడు. హెడ్ కూడా తిరిగి స్పందించడంతో ఇద్దరూ ఒకరినొకరు తిట్టుకున్నారు. అయితే విషయాన్ని బయటకు వెల్లడించేటప్పుడు మాత్రం ఇద్దరూ మార్చి చెప్పారు.

దీంతో ఇద్దరి ప్రవర్తనపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై ఐసీసీ సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. ఇద్దరికీ జరిమానా విధించేందుకు సిద్ధమతున్నట్టు 'ది డైలీ టెలిగ్రాఫ్' కథనం పేర్కొంది. అడిలైడ్ మైదానంలో జరిగిన ఈ ఘర్షణ విషయంలో ఎవరినీ సస్పెండ్ చేసే అవకాశం లేదని, జరిమానా వరకు మాత్రమే పరిమితమయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ఐసీసీ ఇద్దరినీ దోషులుగా నిర్ధారించిందని, క్రమశిక్షణా విచారణ తర్వాత జరిమానా ప్రకటన వెలువడవచ్చని పేర్కొంది.

# టీమిండియాకు కొత్త టెన్షన్.. ఆసిస్ ప్లానింగ్ మామూలుగా లేదుగా..




ముంబై: ఆడిలైడ్ వేదికగా టీమిండియాకు ఎదురైన ఓటమితో భారత ఆటగాళ్లు మూడో టెస్టుకు మరింత జాగ్రత్తగా సన్నద్ధమవుతున్నారు. మొన్నటి విజయంతో ఈ సిరీస్ లో బోణీ కొట్టిన ఆసిస్ ఇప్పుడు మరింత ఆత్మవిశ్వాసంతో కనపడుతోంది. తాజాగా తన అమ్ములపొది నుంచి మరో అస్త్రాన్ని ప్రయోగించేందుకు సిద్ధమైంది. టీమిండియాతో తొలి టెస్టులో గాయం కారణంగా జట్టుకు దూరమైన స్టార్ బౌలర్ జోష్ హేజిల్ వుడ్ రెండో టెస్టులోనూ ఆడలేదు. అయినప్పటికీ ఆసిస్ ఆటగాళ్లు అతడు లేని లోటును తీర్చారు. భారత బ్యాటర్లను ఒక్కొక్కరుగా పెవిలియన్ కు చేర్చుతూ ప్రతీకారం తీర్చుకున్నారు.

ఆసిస్ కొత్త అస్త్రం.. ఇదిలా ఉంటే మరోసారి భారత్ కు ఇరుకున పెట్టేందుకు హేజిల్ వుడ్ ను రంగంలోకి దింపేందుకు ఆసిస్ పావులు కదుపుతోంది. హేజిల్ వుడ్ ను మూడో టెస్టులో ఆడించేందకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. అయితే, అతడు మ్యాచ్ లో పాల్గొంటాడా లేదా అనే విషయం మరో 24 గంటల్లో తేలిపోనుంది. ఒక్క రోజులో అతడు తిరిగి కోలుకుని మళ్లీ జట్టులో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనిపై ఈ ఆటగాడు తాజాగా స్పందించాడు. మరో 24 గంటల్లో నేను బ్రిస్బేన్ కు వస్తానా రానా అనే విషయం తెలిసిపోనుంది. తొందరగా గాయనం నుంచి రికవరీ అవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాను. రెండు స్పెల్స్ లు ఆడటం ఒక రిపిటేటివ్ యాక్షన్ లాంటిందే. అయినా అది పెద్ద మార్పులను చేయగలదని తెలుసు. వీలైరంత త్వరగా కోలుకునేందకు ప్రయత్నిస్తు.. అంతా అనుకున్నట్టే జరిగితే బ్రిస్బేన్ మ్యాచ్ లో ఉంటా అని ఈ స్టార్ బౌలర్ తెలిపాడు. వంద శాతం వచ్చేస్తా.. ఈ సీనియర్ ఆటగాడు ఇంతకు మునుపు కూడా గాయాలపాలయ్యాడు. అయినప్పటికీ పెర్త్ లో జరిగిన టెస్టులో తగిలిన గాయం పెద్దది. ఏదేమైనా ఆడేందుకే తాను ఆసక్తి చూపుతున్నట్టుగా తెలిపాడు. గత గాయాలతో పోలిస్తే ఇది చాలా చిన్నది. అయిన్పటికీ నేను క్రికెట్ ఆడగలుగుతుండటం సంతోషంగా ఉంది. నేను జట్టులో లేకపోయినప్పటికీ నా స్థానంలో స్కాటీ బోలాండ్ అద్భుతంగా ఆడాడు. అతడు ఆడిన ప్రతిసారి అదరగొట్టేశాడు. అతడు జట్టులో ఉండటం వల్ల నేను ఈ నిర్ణయాన్ని మరింత తేలిగ్గా తీసుకోగలిగాను. నేను వంద శాతం మ్యాచ్ ఆడాలనుకుంటున్నాను. ఒకవేళ ఆడలేకపోయినా స్కాట్ కచ్చితంగా సంసిద్ధంగా ఉంటాడని తెలిపాడు. ఇక ప్రస్తుతం అతడి మాటలు వింటుంటే అతడు ఫిట్ గానే ఉన్నట్టు కనిపిస్తున్నాడు. దీంతో టీమిండియాకు కొత్త టెన్షన్ మొదలైనట్టు తెలుస్తోంది.

ఆ ఇద్దరు ఇరకాటంలో..

హేజిల్ వుడ్ బ్రిస్బేన్ లో మొత్తం 8 టెస్టులు ఆడగా.. 23.75 యావరేజ్ తో మొత్తం 37 వికెట్లను తీసిన రికార్డ్ ఉంది. గబ్బా వేదికపైనా ఇతగాడు రెండు 5 వికెట్ హాల్స్ తీశాడు. ఇక పెర్త్ టెస్టులో భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి ఆటగాళ్లను పరుగులు పెట్టించాడు. ఇప్పుడీ బౌలర్ పునరాగమనం వీరిద్దరికీ పెద్ద తలనొప్పిగా మారనుంది.

# షమీ విధ్వంసం.. ఈ సారి బాల్‌తో కాదు.. బ్యాట్‌తో

బెంగళూరు: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో మూడో టెస్టులో షమీని తీసుకోవాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా షమీ అద్భుతమైన ఫామ్ తో రెచ్చిపోయాడు. ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో భాగంగా చండీగఢ్ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ను ఎంచుకుంది. బ్యాటింగ్ ఎంచుకున్నప్పటికీ బెంగాల్ జట్టు టాప్ ఆర్డర్ కుదేలైంది. 114 పరుగులకు 8 వికెట్లను సమర్పించుకుంది. దీంతో షమీ రంగంలోకి దిగి తన అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 17 బంతుల్లో 32 పరుగులు సాధించిన షమీ.. 188.24 స్ట్రైక్ రేటుతో మూడు బౌండరీలు, రెండు సిక్సులు కొట్టి బెంగాల్ జట్టును 159 స్కోరు వద్ద నిలబెట్టాడు.

రికార్డులు బద్దలు కొట్టిన షమీ..

బెంగాల్ జట్టును క్వార్టర్ ఫైనల్ లో నిలబేట్టేందుకు షమీ చేసిన ప్రదర్శనకు పలు రికార్డులు బద్దలయ్యాయి. ముస్తాక్ అలీ ట్రోఫీలోనే నంబర్ 10 స్థానంలో ఆడి హైయ్యెస్ట్ నాట్ ఔట్ స్కోర్ చేసిన ఆటగాడిగా రికార్డు బద్దలుకొట్టాడు. నిజానికి 2019లో ఒడిశా రాజేష్ మొహంతీ(36) ఛత్తీస్‌గఢ్ తో జరిగిన మ్యాచ్ లో ఈ రికార్డును అందుకున్నాడు. ఆ తర్వాతి స్థానంలో షమీ నిలిచాడు. షమీ తర్వాతి స్థానంలో సౌరాష్ట్ర ప్లేయర్ శౌర్య సనదియా మహారాష్ట్ర తరఫున 30 నాట్ ఔట్ స్కోరుతో మూడో స్థానంలో ఉన్నాడు. ఇక టీ20ల్లోనూ ఢిల్లీ డేర్ డెవిల్స్ తరఫున 9 బంతుల్లో 21 పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా షమీ నిలిచాడు. తన టీ20 కెరీర్ లో షమీకి ఇది రెండో రికార్డు. పొట్టి ఫార్మాట్ లో రెండంకెల స్కోరుతో షమీ మరో మెట్టు ఎక్కాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**